## సంక్షేమ పథకాలు అందేలా చూడాలి



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 23, నవంబర్ 2024 | 16 పేజీలు


- మావోయిస్టుల దుశ్చర్యపై ఆదివాసీల కన్నెర్ర..
- అన్నదమ్ముల మృతితో ఇరు కుటుంబాల్లో విషాదం...
- మావోయిస్టుల ఘాతకంతో ఏజెన్సీలో అలజడి..
- పలుమార్లు హెచ్చరించిన తీరు మారలేదంటూ మావోయిస్టు శాంత పేరిట లేఖ విడుదల.

## ఇన్ఫార్మర్ నెపంతో ఆదివాసీలను
# హతమార్చిన మావోలు..



2 లో..



**వాజేడు, ప్రభాతవార్త:** పచ్చని పైరగాలుల ప్రకృతి అందాల సోయగాలతో పరవశించే ఆ పచ్చని పల్లెల్లో లేలేత సూర్య భగవానుని కిరణాలు పుడమి తల్లిని ముద్దాడక ముందే ఆ పల్లెలో రక్తపు మడుగులో అసువులు బాసిన అన్నదమ్ముల మృతితో ఆ పల్లె గొల్లుమంటోంది. ఇన్ఫార్మర్ల నేపంతో అన్నదమ్ములను మావోయిస్టులు నరికి చంపిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా అలజడి రేపింది. అంతర్రాష్ట్ర సరిహద్దులలో జరిగిన ఈ సంఘటనతో అటు చత్తీస్గడ్, ఇటు తెలంగాణ రాష్ట్ర సరిహద్దులలో పోలీసు బలగాల అప్రమత్తమయ్యాయి. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీలో మావోయిస్టులు గురువారం రాత్రి అలజడి సృష్టించారు. ఇది ఇంకా ఎటువైపు దారితీస్తుందో అని సమీప ప్రాంతాల ప్రజలు భయం గుప్పిట్లో వణుకుతున్నారు. పోలీసుల ఇన్ఫార్మర్ నేపంతో ఇద్దరు గిరిజనులను గొడ్డలితో అతి కిరాతకంగా నరికి చంపిన ఈ ఘటనతో ప్రజల్లో మావోయిస్టులపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. .మృతుల్లో ఒకరైన ఉయిక.రమేష్ పేరూరు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు.

## మధ్యాహ్న భోజనం పథకం
# పకడ్బందీగా అమలుచేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



16లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** మధ్యాహ్న భోజన పథకంపై తీసుకోవాల్సిన చర్యలను జిల్లాలోని అన్ని మండలాల ఎంఈవోలకు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, వెల్ఫేర్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లకు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో శుక్రవారం గుగూల్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వంట పాత్రలను పరిశుభ్రం చేయడం, కూరగాయల శుభ్రత తప్పనిసరిగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి



16లో.. సీనియర్ సివిల్ జడ్జి సురేష్

**మహబూబాబాద్ టౌన్, నవంబర్22, ప్రభాతవార్త:** జాతీయ లోక్ అదాలత్‌ను డిసెంబర్ 14న నిర్వహించనున్నందున దానిని విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ కోరారు. శుక్రవారం మహబూబాబాద్ కోర్టు ఆవరణలో సబ్‌డివిజన్ పోలీస్ ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా కోర్టులో వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అన్ని కేసులను..

## గంజాయికి బానిసైన
# యువత

- మానుకోటలో పెరుగుతున్న గంజాయి దందా
- కండ్లముందే కన్నకొడుకుల భవిష్యత్తు అంధకారంలోకి
- కుదేలవుతున్న తల్లిదండ్రులు

**మహబూబాబాద్, ప్రభాతవార్త:** యువత విద్యాబుద్దులు నేర్చుకొని ఉన్నతస్థాయికి ఎదిగి ఉద్యోగాలు చేయాల్సిన వారు గంజాయి మత్తులో పడి తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా అంతటా ఎక్కువశాతం యువత గంజాయికి బానిసవుతున్నారు. ఇతర రాష్ట్రాలను మానుకోటకు గంజాయికి తరలిస్తుండడంతో మానుకోటలో రోజురోజుకు గంజాయి దందా పెరుగుతుంది. కనీసం 18ఏండ్లు రాకముందు యువత గంజాయికి బానిసై నిండు భవిష్యత్తును చిద్రం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు కుదేలవుతున్నారు.

2 లో..



# గంజాయికి బానిసైన యువత

మొదటిపేజీ తరువాయి

గంజాయి ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుండి మహబూబాబాద్‌కు రవాణా అవుతుందని సమాచారం. జిల్లాకేంద్రంలో గంజాయిని సెల్ చేసే ముఠాకు అప్పగిస్తారు. వారు గంజాయిని పాకెట్‌ల రూపంలో తయారుచేసి యువతను టార్గెట్‌గా పెట్టుకొని వారికి అందేలా ప్రణాళికలు రచించుకున్నారు.

**మత్తులోనే స్వర్గం ఉందనుకుంటున్న యువత:**

మానుకోట జిల్లాకేంద్రంలోని చెరువు కట్టలు, కుంటలు, గుట్టలే గంజాయి దారులకు ప్రధాన అడ్డాగా మారుతున్నాయి. పట్టణంలోని శివారు కాలనీల్లోకి చొరబడ్డ గంజాయి ముఠాలు మధ్య వర్తుల ద్వారా యువతకు అందేలా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులనే టార్గెట్ చేసుకొని ఈ గంజాయి దందా కొనసాగిస్తున్నారు. జిల్లాకేంద్రంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో యువతకు గంజాయిని విక్రయిస్తున్నట్లు సమాచారం. యువత తమ తల్లిదండ్రులకు కాలకృత్యాల పేరుతో బయటకు వచ్చి చెరువు కట్టల, గుట్టల వద్ద గంజాయి పొడిని సిగరేట్‌లో నింపి దమ్ముకొడుతున్నట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గంజాయికి బానిసైన యువత ప్రతి రోజు గంజాయి దమ్ముకొట్టకపోతే నీరసం వచ్చి కాళ్లు చేతులు ఆడకపోవడంతో వారు గంజాయికి అలవాటుపడుతున్నారు. తమ పిల్లలు గంజాయికి అలవాటు పడి ఇటు చదువు, అటు జీవితం రెండు విధాల మా పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-యువత బాధ్యత తల్లిదండ్రులదే:**

నేటి ప్రపంచంలో తల్లిదండ్రులు యువతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉదయం బయటకు వెళ్లినా నాటి నుండి వారు వచ్చే వరకు ఎక్కడెక్కడ ఉంటున్నారో ప్రత్యేక నిఘా ఉంచాలి. ముఖ్యంగా స్నేహితులతో బయటకు వెళ్లే సమయంలో వచ్చిన స్నేహితులు ఎలాంటి వారు అని గమనిస్తూ ఉండాలి. గంజాయికి బానిసైన యువత చేతుల్లో డబ్బుల్లేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. దీంతో కొంతమంది ముఠాగా ఏర్పడి పలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. అంతేగాక తమతమ ఇళ్లలో సైతం డబ్బులు మాయం చేస్తూ గంజాయి కొనుగోలు చేసి విచ్చలవిడిగా గంజాయిని సేవిస్తున్నారు. గంజాయి ఒకరి నుండి ఇంకొకరికి అలవాటుగా ఏర్పడి జిల్లాలో రోజురోజుకి గంజాయి పీల్చే వారు రోజురోజుకు పెరిగిపోతున్నారు. ఇప్పటికైనా గంజాయిపై ఉక్కుపాదం మోపి తమ పిల్లల ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఇన్ఫార్మర్ నేపంతో ఆదివాసీలను హతమార్చిన మావోలు...

మొదటిపేజీ తరువాయి

ఇదే గ్రామానికి చెందిన ఉయిక.అర్జున్ అనే గిరిజనుడు వ్యవసాయ కూలిగా జీవనం సాగిస్తూ ఉన్నాడు. వీరిరువురిని సుమారు రాత్రి 11.30 నిమిషాల సమయంలో సాయుధులైన ఆరుగురు మావోయిస్టులు రెండు గ్రూపులుగా విడిపోయి ఇద్దరినీ ఒకే సమయంలో గొడ్డలితో అతి దారుణంగా నరికి చంపారు. ఉయిక అర్జున్ తలుపు గడి పెట్టుకొని ఇంట్లో నిద్రిస్తుండగా తలుపులు బద్దలు కొట్టి ఇంటి నుండి బయటికి లాక్కొచ్చి గొడ్డలితో దాడి చేసి, కత్తులతో పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఉయిక రమేష్ ని ఇంట్లో నిద్రిస్తుండగా గొడ్డలితో నరికారు. కొనఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా కుటుంబ సభ్యులు 108 సహాయంతో ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఈ ఇద్దరు వ్యక్తులు కూడా పోలీసులకు ఇన్ఫార్మర్లుగా మారినట్లు మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా మావోయిస్టు కదలికలను పోలీసులకు చేరవేస్తూ ఉన్నట్లు తెలిపారు. ఇటీవలే మావోయిస్టులపై దాడులకు ఈ ఇద్దరు యువకులే కారకులు అన్నారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ తమ పద్ధతి మార్చుకోకపోవడంతో హతమార్చడం జరిగిందని వాజేడు వెంకటాపురం ఏరియా కార్యదర్శి శాంత పేరుతో విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. దీంతో ఏజెన్సీ ప్రాంతవాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మునుపెన్నడు కనివినీ ఎరుగని రీతిలో మండల కేంద్రంలో మావోయిస్టులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. దీనితో మన్యం లో భయానక వాతావరణం నెలకొంది. క్షణక్షణం భయం గుప్పిట్లో ఏజెన్సీ ప్రాంతవాసులు వణుకుతున్నారు. సంఘటన జరిగిన తరువాత అక్కడి గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలం నుండి పంచాయతీ సిబ్బంది సహాయం తో పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. మావోయిస్టుల ఘాతకానికి బలైన వ్యక్తుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీనితో పెనుగోలు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని తనిఖీ చేసిన కలెక్టర్**

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 22, ప్రభాత వార్త**



వాతావరణ పరిస్థితిలో వస్తున్న మార్పు నేపథ్యంలో హాస్టల్ లలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు అందించారా, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, త్రాగునీరు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయం లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతం, డార్మెంటరీ తనిఖీ చేశారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ పరిసరాలు, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాజా సరుకులు, కూరగాయలతో భోజనం అందించాలని, నిల్వ చేసిన భోజనం పదార్థాలు విద్యార్థులకు ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల అ ది . కా ం ల ం అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే అవసరమైన చికిత్స అందజేయాలని, జింకల తండా వద్ద నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం అత్యవసర వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, పిల్లలకు వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జూనియర్ లెక్చరర్లు జావేద్ పాషా, ఇందిర, మహేష్, సిబ్బంది హసన్, పర్వేజ్ పాష, తదితరులు వున్నారు.

# విద్యార్థులకు సన్మానం




**ఐనవోలు, ప్రభాతవార్త :**

మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులు ఇటీవల జరిగిన మండల స్థా యి జనవిజ్ఞాన వేదిక సైన్స్ చెకు ముఖి పోటీల్లో విద్యార్థులు పెం డ్లి స్వాతి ముత్యం, తరాల రోహన్ మద్దూరి సుష్మలు విశిష్ట ప్రతిభ క నపరిచి ప్రథమ స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా పాఠశాల వేదికపై శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయు బృందం, అమ్మ ఆదర్శ కమిటీ, పే రెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు మెమోంటోలు అందించి స న్మానించారు. ఈ నెల చివరి వారం లో విద్యార్థులు వి.గి వరంగల్ లో జరిగే జిల్లాస్థాయి చెకుముకి పో టీల్లో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సకీనా బీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్ ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ స భ్యులు, తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

## ట్రాఫిక్ నిబంధనల పై విద్యార్థులకు అవగాహన సదస్సు... వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ

**పభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ప్రాంత పరిధిలోని రేనాల్డ్స్ పాఠశాల విద్యార్థులు, సిబ్బందికి వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత.. ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలను అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని వారికి పూర్తిస్థాయిలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తో కలిసి ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన ర్యాలీని ట్రాఫిక్ సీఐ రామక్రిష్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, ట్రాఫిక్ సిబ్బంది, పాల్గొన్నారు.






# జెన్కో డైరెక్టర్లను కలిసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం హైదరాబాద్‌లో విద్యుత్‌సౌధ నందు జెన్కో డైరెక్టర్లను కలిసి బీటీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మణుగూరు, పినపాక మండలాల్లో బీటీపీఎస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, కొందరికి ముందుగా నియామక పత్రాలు అందజేసి ఉద్యోగంలోకి తీసుకున్నారని మరికొందరికి ఆలస్యంగా నియామకపత్రాలు అందజేసి ఉద్యోగంలోకి తీసుకోవడం జరిగిందని తద్వారా సీనియారిటీలో నష్టం జరుగుతుందని, అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జెన్కో డైరెక్టర్ హెచ్‌ఆర్ అజయ్‌ను కలిసి వివరించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు.



# బంగారు కమ్మలు చోరీ

## కేసు నమోదు

ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

గతనెల ఐదో తేదీన గీసుకొండ కొనాయిమాకులకు చెందిన అమీనా బేగం భర్త పేరు హైదర్ పాషా (54) అనే మహిళ వరంగల్ చౌరస్తా లోని బంగారు ఆభరణాల షాపుకు వచ్చి తన విరిగిన కమ్మలు ఒక తులం బరువు కలిగినటువంటి ఆ కమ్మలను అతికించుకొని తిరిగి వెళ్లే క్రమంలో తన బంగారు కమ్మలు హ్యాండ్ బ్యాగ్ లో పెట్టుకున్నట్లు ఆ మహిళ ఆటోలో వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినారని ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దొంగిలించబడిన బంగారు కమ్మల విలువ సుమారు 65 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు.

**టిఫిన్ సెంటర్లో వ్యక్తి పై దాడి చేశారని కేసు నమోదు**

వ్యక్తి పై దాడి కేసు నమోదు గురువారం రాత్రి సుమారు 11 గంటలకు పోచమ్మ మైదాన్‌కు చెందిన లాదెళ్ల రాజేష్ తండ్రి పేరు జాన్ వయసు 38 సంవత్సరాలు అనే వ్యక్తి మండి బజార్ లోని వసీం టిఫిన్ సెంటర్ వద్ద టిఫిన్ చేసే క్రమంలో టిఫిన్ సెంటర్ వద్ద వర్కర్లతో గొడవ జరిగిందని టిఫిన్ సెంటర్లో పనిచేసే వర్కర్లు ముగ్గురు రాజేష్ అనే వ్యక్తి పై దాడి చేశారని సదరు బాధితుడి తలపై అలాగే గధవకు కూడా రక్తపు గాయాలు కావడంతో శుక్రవారం సదరు బాధితుడు ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని పోలీసులు తెలిపారు.

# ఉరి వేసుకొని యువకుడు మృతి

నెక్కొండ, నవంబర్ 22, ప్రభాతవార్త



మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఉరేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలోని మూడు తండాలో శుక్రవారం నెలకొంది. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి అందాజ 8:00 గంటల సమయంలో భూక్య సుమన్(21) తన వివాహమునకు సంబంధించిన విషయంలో మనస్థాపం చెంది వారి ఇంటిలో ఫ్యాన్‌కి ఉరివేసుకొని మృతి చెందాడు. అట్టి విషయమై మృతుని తండ్రి చందు ఇచ్చిన ధరఖాస్తు మేరకు కేసు నమోదు చసి దర్యాప్తు చేస్తున్నట్లు నెక్కొండ ఎస్సై ఎం.మహేందర్ తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాయాత్ర

## -సాంస్కృతిక సారధి టీం లీడర్ సుమన్

చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



ప్రజా పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్రను ప్రారంభించినట్లు నెల్లూట్ల సుమన్ తెలిపారు. చెన్నారావుపేట, ఖాదర్‌పేట గ్రామాలలో సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కళాయాత్ర శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంకు చేరుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా పాటలు, నాటికలు ద్వారా అవగాహన కల్పించడం ఈ కళాయాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు తెలంగాణ సాంస్కృతిక కళాకారులు యోచన, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, ఆదెపాక బాబు, బరిగల రవీందర్, తాళ్లపెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహాముత్తారం, నవంబర్ 22, ప్రభాతవార్త



ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండలం గండి కామరం గ్రామానికి నేరెళ్ల చిన్న రాజు సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని, వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సహాయంను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు నూకల రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, నాయకులు, నీలాల రవి, నేరెళ్ల రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## -పెండింగ్‌లో ఉన్న డీఏలు,జిపిఎఫ్ లోన్స్

## -పార్ట్ ఫైనల్స్ మెడికల్ రియాబర్స్మెంట్

దుగ్గొండి, నవంబర్ 22, ప్రభాతవార్త



ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో ఎంఏ అజీజ్ పదవి విరమణ వీడ్కోలు సమావేశం శుక్రవారం జరిగింది. ముందుగా ఉపాధ్యాయున్ని మెమోంటోతో శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. అంకిత భావంతో పని చేసిన ఉపాధ్యాయున్ని ఎప్పుడూ ప్రజలు మరిచిపోరన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండి సేవలు అందించిన వారిని ఎప్పుడూ మదిలో ఉంచుకుంటారన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్‌లో ఉన్న డీఏలు, జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, మెడికల్ రియాబర్స్మెంట్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. త్వరలో ఏకీకృత సర్వీస్ రూల్స్ పాటించి ఉపాధ్యాయులకు అన్ని రకాల ప్రమోషన్లు ఇప్పిస్తామన్నారు. అన్ని కార్పొరేట్ ఆస్పత్రులల్లో అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందించే విధంగా నగదు రహిత హెల్త్ కార్డులను ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతి రెడ్డి, శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి పోలోజు భిక్షపతి, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, నక్కిరెడ్డి మహేందర్, రాజేందర్, భాస్కర్, సురేందర్, ప్రతాప్ సింగ్, యాకుబ్ రెడ్డి, మహేష్, హైమద్, జిమ్మిలాల్, ఐలయ్య, సుశీల, మధు, ప్రవీణ్ కుమార్, కిష్టయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ టెక్నో స్కూల్‌లో ట్రీ ప్లానిటేషన్

నర్సంపేట, నవంబర్ 22, ప్రభగాతవార్త




ఎన్‌సిసిడేను పురస్కరించుకొని ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆదేశాల మేరకు లక్నెపల్లి శివారులో గల బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్‌సిసి కాడెట్ చేత ట్రీ ప్లానిటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ పాల్గొని మొక్కలు నాటి కాడెట్స్‌ని అభినందించారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని, ప్రతి ఒక్క భారత పౌరుడు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి థార్డ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్, ఎన్‌సిసి క్యాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వన భోజనాలకు గీత కార్మికులు తరలిరావాలి

చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

వరంగల్, హన్మకొండ జిల్లాల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఖిలా వరంగల్‌లోని మధ్య కోటలో పిల్లల పార్కులో జరిగే కార్తిక వన భోజనాల కార్యక్రమ ఆహ్వాన పత్రికను చెన్నారావుపేట మండల కేంద్రంలో మోకు దెబ్బ మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా గోపా కోశాధికారి, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గౌడ కులస్తుల ఆరాధ్య దేవతలైన కంట మహేశ్వరస్వామి, కౌండిన మహర్షి, రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మలను పూజించుకొని గౌడులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కార్తీక మాస పూజ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు కార్పొరేషన్ ఛైర్మన్లు ప్రజాప్రతినిధులు సంఘ బాధ్యులు హాజరవుతున్నారు. ఈ వన భోజనాలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్‌గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేష్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్యగౌడ్, తాళ్లపెల్లి కొమ్మాలు, దొంతి బాబు, దొంతి సంతోష్, మాచర్ల ఎల్లగౌడ్, గోడిశాల సురేందర్‌గౌడ్, గాదెగోని సాంబయ్యగౌడ్, మచ్చిక సదానందంగౌడ్, పులి రమేష్‌గౌడ్, తాళ్లపల్లి చంద్రమౌళిగౌడ్, ముంజ శ్యామ్‌గౌడ్, తాళ్లపల్లి చంద్రమౌళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులతో పత్తి పంట ప్రదర్శన

కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన రైతు మాచెర్ల సదానందం యొక్క పత్తి చేనులో నాథ్ బయోజీన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో.. రాణా900 బిజీ 2 పత్తి రకంపై రైతులతో పంట ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి మేనేజర్ నాంపల్లి తిరుపతి మాట్లాడుతు.. రాణా900 బిజీ 2 హైబ్రిడ్ పత్తి గులాబీ రంగు పురుగు మరియు రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా తట్టుకొని పంట కాపుకు వస్తుందన్నారు. వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కంపెనీ డిస్ట్రిబ్యూటర్..బొమ్మ సమ్మిరెడ్డి, డీలర్లు తోట కోటేశ్వర్, తదితరులున్నారు.


# బహిరంగ ప్రకటన

నా క్లయింటు దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్, హైదరాబాద్, సోమాజిగూడ, # 6-3-666/బి, డక్కన్ చాంబర్స్ వద్ద నమోదిత కార్యాలయం కలిగివున్నది, తెలంగాణ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల గ్రామం మరియు మండలంలో గల బహుళ సర్వే నంబర్లలో విస్తరించి ఉన్నటువంటి ఎ.219.15 గుంటల విస్తీర్ణపు దిగువ తెలిపిన షెడ్యూల్డు భూమిని దిగువ తెలిపిన భూమి యజమానులు/స్వాధీన దారుల నుండి కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తోంది. అందువలన, పై సదరు భూములలో తాకట్టు, ఈజ్‌మెంట్స్, అస్సెన్‌మెంట్స్, అలినేషన్స్, కానుకలు, లీసులు, తాకట్టు తులాభారాలు, స్వాధీనం, ఆసక్తి కలిగి గతంలోనైన భవిష్యత్తులోనైనా వీటితో సహ ఏవరితోనైన క్లెయిములు కలిగివున్నచో, వారి అభ్యంతరాలను రుజువులతో జతపరచిన డాక్యుమెంట్లతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోగా నాకు వ్రాతపూర్వకంగా తెలుపగలరు. లేనిచో ఎటువంటి అభ్యంతరాలు లేనట్లుగా పరిగణించబడును. ఇట్టి క్లెయిములు తరువాత అనుమతించబడవు మరియు నా క్లయింటు సదరు ఆస్తి కొనుగోలు సంబంధించి రిజిస్ట్రేషన్ నిర్వహించుటకు ముందుకుసాగగలరు.

**ఆస్థి షెడ్యూలు:** దిగువ వివరాల ప్రకారం తెలంగాణ, జయశంకర్ భూపాలపల్లి, పలిమెల గ్రామం మరియు మండలం వద్ద ఎ.219.15 గుంటలు లేదా 80.6740 HA విస్తీర్ణంలో సర్వే నంబర్లు: 50, 50/1, 50/2, 117/1, 163, 164, 165, 166, 167/1/2, 170, 172, 173, 177, 179, 180, 180/1, 181, 182, 183, 184/1, 185, 196/1, 196/2, 197/1, 197/2, 199, 200, 201, 202, 202/1, 205, 209, 211, 215, 221, 222/A, 223, 225/1, 225/2, 225/1/2, 228/2, 228/4, 250, 250/1, 251/A, 251/B, 251/2, 251/3, 252/1 మరియు 252/2 భాగంలోని వ్యవసాయ భూములు యావత్తు.

| క్రమ. సంఖ్య | సర్వే నెంబర్లు | భూ యజమాని/స్వాధీనదారు | మొత్తం విస్తీర్ణం |
|---|---|---|---|
| 01 | 50, 50/1, 50/2, 117/1, 163, 164, 165, 166, 167/1/2, 170, 172, 173, 177, 179, 180, 180/1, 181, 182, 183, 184/1, 185, 196/1, 196/2, 197/1, 197/2, 199, 200, 201, 202, 202/1, 205, 209, 211, 215, 221, 222/A, 223, 225/1, 225/2, 225/1/2, 228/2, 228/4, 250, 250/1, 251/A, 251/B, 251/2, 251/3, 252/1 and 252/2 | 1. శ్రీ తుల్సేగారి తిరుపతి పటేల్<br>2. శ్రీ ముత్యం శంకర్ గౌడ్<br>3. శ్రీ తాటి గోపాల్<br>4. శ్రీమతి గుజ్జల సునీత<br>5. శ్రీ గుజ్జల రాజిరెడ్డి<br>6. శ్రీ పూల సునీల్ కుమార్<br>7. శ్రీమతి అయిరెడ్డి శారద<br>8. శ్రీ ముప్పిడి రవీందర్<br>9. శ్రీ చొప్పరి సదానందం<br>10. శ్రీ చల్లా జక్కిరెడ్డి<br>11. శ్రీ వనం రామచంద్రరావు<br>12. శ్రీ ముత్యం సధానందం<br>13. శ్రీ మచిడి రాజాగౌడ్<br>14. శ్రీ బొల్లెపల్లి వెంకట స్వామి<br>15. శ్రీ బందారు సదానందం<br>16. శ్రీ వీరగోని పెటయ్య<br>17. శ్రీమతి వున్నం అనిత<br>18. శ్రీ రొడ్డ బాపు<br>19. శ్రీమతి దుప్పటి జయ<br>20. శ్రీ పిన్నింటి రామ్‌రెడ్డి<br>21. శ్రీ దుప్పటి శామ్యూల్<br>22. శ్రీ మచిడి మహేందర్‌గౌడ్<br>23. శ్రీ ముడుసు ఓదెలు<br>24. శ్రీ పులి రాజేశం<br>25. శ్రీమతి వీరగోని లక్ష్మి | ఎ.219.15 గుంటలు |

దిగువ సరిహద్దులతో ఎ.219-15 గుంటల విస్తీర్ణపు పూర్తి ఆస్తి **తూర్పు:** ఇతరుల భూమి, **దక్షిణం:** R & B రోడ్డు, **పడమర:** అటవి భూమి, **ఉత్తరం:** ఇతరుల భూమి.

**సిహెచ్.శాంతి విద్యాసాగర్,** అడ్వకేట్
తెలంగాణ ఉన్నత న్యాయస్థానం
ఫోన్:9397656297
ఇం.నం.13-6-637/ఎ/42/1, ఇందిరానగర్,
ఆంధ్రా ఫ్లోర్ మిల్, హైదరాబాద్-500008

తేది: 23.11.2024
పలిమెల




# ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

*కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం చేయవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కాటారం మండలంలోని కొత్తపల్లి, ఎఎంసి కాటారం మరియు రేగులగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లను రైతుల నుండి ఎఫ్ ఏ క్యూ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని ఆదేశించారు. కొనుగోలు చేసిన దాన్యం ట్యాగ్ చేయబడిన రైస్ మిల్స్‌కు తక్షణమే తరలించాలని ఆదేశించారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు ఈ సూచనలను పక్కాగా పాటించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు నిర్వహణ, ట్రక్ షీట్స్, ప్యాడి క్లీనింగ్ యంత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

*కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త*



జాతీయ స్థాయి యు/14 హ్యాండ్‌బాల్ పోటీలకు కాటారం గిరిజన గురుకులం బాలుర పాఠశాల, కళాశాలకు చెందిన క్రీడాకారుడు బి.దేవేందర్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి.లాలు శుక్రవారం తెలిపారు. ఈనెల 8నుండి 10వరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యు/14ఇయర్స్ హ్యాండ్ బాల్ చాంపియన్‌షిప్లో వరంగల్ జట్టు తరపున కాటారం గురుకులం క్రీడాకారుడు బి.దేవేందర్ అత్యంత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈనెల 25నుండి 29వరకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని మహాశముంద్ జిల్లాలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వరంగల్ ఎస్‌జిఎఫ్‌ఐ ప్రధాన కార్యదర్శి దస్రు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. దేవేందర్ ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ బి.లాలు, వైస్ ప్రిన్సిపాలన హెచ్.రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పీడి మహేందర్, పిఈటి శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గాయపడ్డ యువకున్ని పరామర్శించిన తోట జనార్ధన్

*కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి గ్రామం రజకవాడలో పున్నం సతీష్ ప్రమాదవశాత్తు రోడ్డున ప్రమాదంలో గాయపడగా కాటారం మాజీ ఎంపిటీసీ తోట జనార్ధన్ శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా ఆర్థిక చేయూత కల్పించారు. ప్రమాదానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటానని, అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. వారివెంట నాయకులు పసుల శంకర్, ఇప్పలపల్లి దేవేందర్, పైడాకుల మహేందర్, మానెం రాజబాబు, పున్నం మహేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్‌కు ఘన సన్మానం

*భూపాలపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాకు నూతనంగా ఐఎన్‌టియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన బేతెల్లి మధుకర్ రెడ్డిని ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గడికే చక్రపాణి గారి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఐ ఎన్ టి యు సి ఆఫీస్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, రఘుపతి రెడ్డి, ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగ రావు, కేటీకే 5 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ గట్టు రాజు, కేటీకే1 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ బండి శ్రీనివాస్, కేటీకే ఓసిపి త్రీ పిట్ సెక్రటరీ హరికృష్ణ, నాయకులు చెరాలు, నరెడ్ల సంపత్ గారు, బత్తుల వెంకటేశ్వర్లు, సమ్మయ్య సొత్తుకు, నవీన్, కోచర్ల రవి, దగ్గుల శ్రీనివాస్, సమ్మిన, శ్రీనివాస్, మరియు యువ నాయకులు గంధం సంతోష్, కర్రు సంతోష్, యూనస్, మిర్యాల శ్రీనివాస్, నరేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రచార అపోహలను నమ్మవద్దు

### కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి

*కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త*



ఈ నెల 21న సాయంత్రం నాలుగు గంటల సమయంలో మహదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి గ్రామంలో గల అమరేశ్వర ఆలయంలోని హనుమాన్ విగ్రహంకు మంటలు అంటుకున్నాయని వచ్చిన సమాచారం ఆధారంగా కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మాహదేవ పూర్ సిఐ రామచందర్ రావు మరియు మహాదే వపూర్ ఎస్సై పవన్ కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి అంబట్ పల్లి గ్రామస్తులను, ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులను, ఆలయ పూజారిని విచారించగా నిన్నటి రోజు కార్తీక మాసం సందర్భంగా కుజదోష పూజను నిర్వహించిన అనంతరం అందాజ మధ్యాహ్నం ఒంటిగంటకు భక్తులు హనుమాన్ విగ్రహానికి చందనం మరియు నూనె పూసి తర్వాత ఎండు కుడుకలలో నూనె పోసి దీపం వెలిగించి హనుమాన్ విగ్రహం పాదాల వద్ద పెట్టి వెళ్ళినట్లు తెలిపారు. తర్వాత పూజారి కూడా ఇంటికి వెళ్ళినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు హనుమాన్ పాదాల వద్ద పెట్టిన కుడుకలోని దీపం అంటుకొని విగ్రహానికి గల చందనం మరియు నూనెల వల్ల మంటలు చెలరేగినట్లు తెలిపారు. ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను ప్రచారం చేయవద్దు, నమ్మవద్దని పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయంలో పూర్తి సమాచారం నిమిత్తం దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇట్టి విషయంలో ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాటారం డి.ఎస్.పి గడ్డం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా

### రెండు లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు

### చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

*కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం కాటారం మండలంలోని గారేపల్లికి చెందిన పేస్తం అంజమ్మకి రూ.2,50,000 ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. శుక్రవారం మంథని నియోజకవర్గం కాటారం మండ్లలంలోని గారేపల్లి గ్రామానికి చెందిన పేస్తం అంజమ్మ గారికి గుండె వైద్య చికిత్సకు సంబంధించిన (2,50,000 ఎల్ఓసి) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమ్మిత్త వీరికి 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

### కాటారం పిహెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మోనిక

### కాటారం ఎంజెపి బాలురలో ఉచిత వైద్య శిబిరం

*కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త*




కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర హాస్టల్లో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ ఎం మోనిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో బాలురకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బాలురకు సీజనల్ వ్యాధుల పట్ల, వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వారికి అవగాహన కల్పించారు. వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉన్నప్పుడే, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఏలాంటి వ్యాధులు దరి చేరవు అని అవగాహన కల్పించారు. వంటశాలను, భోజనాశాలను, పరిసరా లను, శానిటేషన్ ను పర్యవేక్షించారు. పిల్లలకు ఎప్పటికప్పుడు భోజన పదార్థాలు వేడిగా ఇవ్వవలసిందని తెలియజేశారు. వండిన పదార్థాలపై ఎల్లప్పుడూ మూతలను ఉంచాలని తెలియజేశారు. పిల్లలకు భోజనానికి ముందు తర్వాత హ్యాండ్ వాష్ తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ సుమన్, ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్ ఎం జే.శ్యామలత, వైస్ ప్రిన్సిపల్ శశిధర్ మరియు ఆశాలు స్వరూపా రాణి, లత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దామెరకుంట యాదవ కమిటీ ఎన్నిక

### -అధ్యక్షునిగా ముద్దం రాజుకుమార్ యాదవ్

*కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త*

అఖిల బారత యాదవ మహాసభ దామెరకుంటన గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నట్లు యాదవ సంఘం అడ్‌హక్ కమిటీ ఎన్నుకున్నట్లు శుక్రవారం ప్రకటించారు. గౌరవ అధ్యక్షునిగా మొగిలి లచ్చయ్య యాదవ్, అధ్యక్షునిగా ముద్దం రాజుకుమార్ యాదవ్, ఉపాధ్యక్షునిగా సిద్ది చిన్న గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ముద్దం రమేష్ యాదవ్, కోశాధికారిగా సిద్ది పెద్ద గట్టయ్య యాదవ్, సహాయ కార్యదర్శిగా బోయిన సమ్మయ్య యాదవ్, ప్రచార కార్యదర్శిగా ఐరవేని ఒదన్న యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో డివిజన్ అడ్‌హక్ కమిటీ సభ్యులు గద్దం చంద్రయ్య యాదవ్, అబ్బినవేని ఐలయ్య యాదవ్, గవేని దేవేందర్ యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ప్రభాతవార్తా సుబేదారి:



దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ రివిళీ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వం సందర్భంగా దివ్యాంగుల క్రీడా మహోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలసి ఎంపీ డా. కడియం కావ్య గారు ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతులమీదుగా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. సమాజంలో దివ్యాంగులు అందరితోపాటు సమానమేనని, ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందే స్వచ్ఛంద సంస్థలతో దివ్యాంగులకు అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బ్యాటరీ సైకిల్స్, కృత్రిమ కాలు, చేతు అవయవాలు అంద జేశామన్నారు. చిన్నారుల్లో జన్యుపర లోపాలను అంగన్ వాడీ సెంటర్లలో ముందస్తుగానే గుర్తించాలన్నారు. వారికి ప్రత్యేకంగా స్పీచ్ థెరపీ, మానసిక వైద్య నిపుణుల ద్వారా చికిత్స అదిస్తే 80 శాతం వ్యాధి బారి నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లలో 5శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఇంచార్జి దిడబ్ల్యూ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు మహేందర్, దివ్యాంగ ప్యారా జెనరల్ సెక్రటరీ ప్రశాంత్, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ ం.ι శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కట్టడికే విద్యాలయాల్లో

### ప్రహరీ క్లబ్. ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్

శాయంపేట, నవంబర్22, ప్రభాతవార్త



:విద్యార్థులు మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలని శాయంపేట ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ అన్నారు. శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి ఆధ్వర్యంలో ప్రహరీ క్లబ్ ను నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎస్సై హాజరై మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కి అలవాటు పడకుండా దూరంగా ఉండాలని, చదువే ఒక లక్ష్యంగా ఎంచుకొని, మీ భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశయాలను నిలబెట్టాలని విద్యార్థులకి వెల్లడించారు. తల్లితండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారనే విషయం విద్యార్థులు గమనించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనకే మండలంలోని అన్ని గ్రామాల ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి ఉపాధ్యాయులు అనిత, కీరణ్మయి, విజయ, రఘు, విజయ్ కుమార్, కమలాకర్, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయిని రాజేందర్ రెడ్డి కి అభినందనలు తెలిపిన టీ ఎన్ జీ ఓస్

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీ ఎన్ జీ నేతలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డినీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ హనుమకొండ బాలసముద్రం లోని హయగ్రీవచారి మైదానంలో 90 కోట్లతో అద్భుతంగా నిర్మించిన కాళోజీ కలక్షేత్రాన్ని ముఖ్యమంత్రిచే ప్రారంభింప చేసిన రాజేందర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. అదే విధంగా నగరం పై ప్రత్యేక దృష్టి పెట్టి ముఖ్యమంత్రి తో4601.15 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వలు ,శంకుస్థాపనలు చేయించిన రాజేందర్ రెడ్డి నియోజక వర్గ అభివృద్ధి మరియు జిల్లా అభివృద్ధి కోసం కృషి చేసిన సందర్భంగా వారిని పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నగర ప్రజల చిరకాల వాంచ అయిన అండర్ డ్రైనేజీ నిర్మాణానికి నిధుల కేటాయింపు, మాస్టర్ ప్లాన్ 2041 ఆమోదం, ఎయిర్ పోర్ట్ కు నిధుల మంజూరు తో పాటు ఓరుగల్లు కు నిధుల వరద కురిపించిన సందర్భంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నగర అభివృద్ధి కొరకు వరాలు కురిపించిన ముఖ్యమంత్రి గారికి సదా రుణపడి వుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నేతలు శ్యాంసుందర్, రాము నాయక్, లక్ష్మీప్రసాద్ జిల్లా నేతలు సురేష్ ,శ్రీనివాస్, పృథ్వి పాల్గొన్నారు.

## హనుమకొండ నుండి పంచారామానికి ప్రత్యేక బస్సులు

### జెండా ఊపి ప్రారంభించిన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

నవంబర్ 22, ప్రభాతవార్త బాలసముద్రం :



కార్తీక మాసం సందర్భంగా వరంగల్ 2 డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు లను హనుమకొండ నుండి ఒకేరోజు ఐదు పుణ్యక్షేత్రాలు అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట (పంచారామం) దర్శించుకునే భాగ్యం కల్పిస్తూ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయ భాను జెండా ఊపి ప్రారంభించారు. బుధవారం రాత్రి 7 గంటలకు రెండు బస్సు లు బయలుదేరి వెళ్ళగా, శుక్రవారం రాత్రి 7 గంటలకు మరో బస్సు ను ప్రారంభించారు. తిరిగి ఆదివారం సాయంత్రం 7 గంటలకు ఇంకో బస్సు బయలుదేరుతుందని ప్రభాతవార్త కు తెలియజేశారు. ఈ అవకాశాన్ని శైవ భక్తులందరూ వినియోగించు కోవాలని కోరారు. పెద్దలకు 2300 వందలు చిన్న పిల్లలకు 1400 వందలు గా ఈ స్పెషల్ బస్సు టిక్కెట్టు నిర్ణయించినట్లు తెలిపారు. కాబట్టి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శైవ భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్, వరంగల్ 1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు, వరంగల్ 2 డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న, ఎం.ఎఫ్ అమల, అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపితను కలిసిన ఓరుగల్లు ఉద్యమ నేత

నవంబర్ 22 ప్రభాతవార్త బాలసముద్రం :

తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిని తన జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం సాయ ంత్రం కెసిఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు






## యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

పర్వతగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త

18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కును నమోదు చేసుకొకి ప్రజాస్వామ్య వ్యవసథలో భాగస్తులు కావాలని మండల తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23-11-2024, 24-11-2024 మండల పరిధజలోని అన్ని గ్రామాల పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్వో) ఫారం 6, 7, 8 దరఖాస్తులతో అందుబాటులో ఉంటారు. 1-1-2025 రోజు వరకు 18 సంవత్సరాల వయసు పూర్తయినటువంటి యువతి యువకులు కొత్తగా ఓటరు నమోదు ఫారం 6, ఇప్పటికే ఓటరు కార్డు ఉన్న వారికి ఏమైనా సవరణలు ఉన్నచో ఫారం-8, అలాటే ఓటరు లిస్టు నుండి పేరు తొలగించుటకు ఫారం-7 దరఖాస్తు చేసుకోగలరు, కావున అర్హులైన యువతి, యువకులు, ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజలకు కూడు, గుడ్డ,నీడ ఇవ్వాలి

శాయంపేట నవంబర్ 22, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు కూడు, గుడ్డ, నీడ ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల అమరేందర్ అన్నారు. శుక్రవారం రోజు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసీల్దార్ కే సత్యనారాయణకు అందజేశారు. అనంతరం అమరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలు ఉన్నాయని తెలిపారు. వీరంతా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్లు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పేదలందరికీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ ఎకరం భూమి 200 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వా న్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మధు, అశోక్ పాల్గొన్నారు

## నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణా రాష్ట్ర కమిటీ మెంబర్గా గడ్డం తిరుపతి నియామకం

ప్రభాతవార్త బాలసముద్రం :



హనుమకొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 22 శుక్రవారం జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వరంగల్ జిల్లాకు చెందిన గడ్డం తిరుపతి కి నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ మెంబర్గా చోటు దక్కింది, తిరుపతికి ఈరోజు జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ చేతుల మీదుగా, సర్టిఫికెట్ నియ ౹ామక పత్రం అందజేయడం జరిగింది, త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే తెలంగాణ లో ఉన్న ఆల్ కార్పొరేషన్స్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కమిటీ నీ ఏర్పాటు చేసి కన్వీనర్ గా బాధ్యత అప్పగించడం జరిగింది , ,వారి సేవలను గుర్తిస్తూ ఇకముందు కూడా కార్మికుల కోసం నిరుపేదల కోసం విద్యార్థుల కోసం వారి సమస్యల పట్ల పోరాటం చేయాలని అన్నారు, ఈ సందర్భంగా గడ్డం తిరుపతి మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ సార్ కు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ త్వరలో తెలంగాణ లో ఉన్న ఆల్ కార్పొరేషన్స్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కమిటీ నీ ఏర్పాటు చేసే బాధ్యత ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ మెంబర్ దేశ గాని అశోక్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలి

**ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త :** 01012025 తేది నాటికి .... 18 సం నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ములుగు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి గారు కోరడమైనది,ములుగు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం జిల్లా నోడల్ అధికారి డిఆర్డిఓ/ అదనపు జిల్లా కలెక్టర్, (స్థానిక సంస్థలు ) ఎం. సంపత్ రావు సెల్ఫీ పాయింట్ను తయారు చేసి 18 సం నిండిన యువతీ, యువకులకు, అంగవైకల్యులు, ట్రాన్స్ జెండర్స్ మరియు ప్రజలకు అవగాహన కల్పించడం కోసం కలెక్టర్ కార్యాలయంలో నెలకొల్పడం జరిగింది. "నేను ఓటరుగా నమోదు చేసుకున్నాను........ మరి మీరో"?? అనే సెల్ఫీ పాయింటు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ములుగు జిల్లా దివాకర్ టిఎస్, ఐఎఎస్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారంగా 01012025 తేదీ నాటికి ఎవరైతే 18 సం++ నిండిన యువతీ,



యువకులకు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని తేది 28112024 వరకు స్పెషల్ డ్రైవ్ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారు ప్రజలకు అవకాశం కల్పించడమైనదని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో ఎస్ వి ఈ పీ జిల్లా నోడల్ అధికారి మరియు నియోజక వర్గ నోడల్ అధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని డిగ్రీ కళాశాల, ప్రధాన రహదారి కూడలి మరియు సంతలలో ప్రజలకు వివిధ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఎవరైతే 18 సం నిండినాయో వారు ఓటరుగా ఫాం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచిస్తూ తేది 2311 2024 (శనివారం) మరియు తేది 24112024 (ఆదివారం) రెండు రోజులు స్పెషల్ కాంపెనింగ్ ద్వారా ప్రతీ పోలింగ్ కేంద్రం బూతు లెవల్ ఆఫీసర్లు పాయింట్లో ఉదయం 10 గంటల నుండి 18 సం++ లు 0101 2025 నాటికి నిండిన ప్రతీ యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని వియో గెంచుకొని జిల్లాఓటు శాతాన్ని పెరిగేవిధంగా కృషి చేస్తూ ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఈ ఈ పి జిల్లా నోడల్ అధికారి డిఆర్డిఓ /అదనపు జిల్లా కలెక్టర్, (స్థానిక సంస్థలు )ఎం.సంపత్అవు మరియు నియోజకవర్గ ఎస్ వి ఈఈ పి నోడల్ అధికారి ఎ.సతీష్, డిపిఎం, డిఆర్ డిఎ, ములుగు ఎన్నికల కార్యాలయ సూపరిండెంట్ ఎమ్. సలీం మరియు ఎన్నికల సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎఫ్ ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు

.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త** :ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో చూసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఖరీఫ్ 2024 25 సీజన్లో ధాన్యం కొనుగోలు పై కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగినది.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సలహాలు సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ అధికారులు, వారి సిబ్బంది మరియు ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో, లేదో పరిశీలించిన తర్వాత మాత్రమే రైతులకు టోకెన్లు ఇచ్చి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యం కొనేలా చూడాలని సూచించారు. నాణ్యత



ప్రమాణాల విషయంలో అధికారులు ఏమైనా అవకతవకలకు పాల్పడినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే అట్టిధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. లేని యెడల అట్టి కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్య తీసుకోవటం తో పాటు, అట్టి కేంద్రమును రద్దు చేస్తామని హెచ్చరించారు.అనంతరం జిల్లాలో పామాయిల్ సాగు పై వ్యవసాయ మరియు ఉద్యానవన అధికారుల తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ 5 ఎకరాలకు పైన భూమి ఉన్న రైతులను పామాయిల్ సాగు చేసే విధంగా అవగాహన కల్పించాలని మరియు జిల్లాలో పామాయిల్ సాగు పెంచే విధంగా ప్రోత్సహించడం వల్ల రైతులకు లాభాలు ఉంటాయని సూచించడం జరిగినది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, జిసిసి డిఎం ప్రతాప్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిని తేజో వతి, జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ అధికారి, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవనాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, కే ఎన్ బయో సీడ్స్ కంపెనీ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలి

డిటిఓ ను కలిసి కోరిన పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు వేము యాకురెడ్డి

**ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త:** ములుగు డిటిఓ ను పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వేం యాకుబ్ రెడ్డి శుక్రవారం కలిసి నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుల జీతాల విషయమై సంప్రదించగా ఈనెల 25వ వరకు అక్టోబర్ 24 సంబంధించిన బిల్లులు చేసి ఒకటి ఒరిజినల్ ఒకటి జిరాక్స్ సెట్స్ ఎస్ టి ఓ లో సబ్మిషన్



చేయగలరని రెగ్యులర్ శాలరీస్ ఆ తర్వాత చేసి ఎస్టీవోల సబ్మిషన్ చేయగలరని తెలియజేశారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుల జీతాలు అక్టోబర్ 16 నుంచి చేయాలని ఒకవేళ స్టేట్ ట్రెజరీ నుంచి పదో తారీకు అని వచ్చినచో ఆరు రోజుల వేతనం ప్రత్యేక బిల్లు చేసి సబ్మిట్ చేయాలని తెలపడం జరిగింది బిల్ చేసే లోపే పదవ తారీకు అని క్లారిఫై అయినచో పదో తారీకు నుండి చేయాలని డిటిఓ చెప్పడం జరిగింది. ఇట్టి బిల్లులకు ఒకటి జిరాక్స్ ఒకటి ఒరిజినల్ సెట్ ఇవ్వాలని ఒరిజినల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలని రూ.50 ఇ డబ్ల్యు డి డి ఓ లు కట్ చేయాలని చెప్పడం జరిగింది నూతన భూ ఉపాధ్యాయుల బిల్లులకు జైనింగ్ ఆర్డర్ అపాయింట్మెంట్ ఆర్డర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గారు అర్రిస్ట్రేషన్ చేసి బిల్ సబ్మిషన్ చేయాలని చెప్పడం జరిగింది.

# మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం



**ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా లోని పొట్లాపూర్, చింతకుంట, జంగాలపల్లి గ్రామాలలో మరణించిన కాడబోయిన అనూష చెంచులక్ష్మి పెండెకట్ల రాజ్ కుమార్ మరణించగా వారి యొక్క కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కలిసి పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి యొక్క కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ గారు బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు పోలెపు శ్రీనివాస్ కాకులమర్రి ప్రదీప్ రావు భూక్య మురళి మహేష్ నాయక్ ఆది రెడ్డి గారు మోహన్ సత్యనారాయణ రావు బుల్లెట్ ఓదల్ చిట్టి బాబు గడ్డమీది భాస్కర్ నేరెళ్ల శంకర్ కప్పంపల్లి బాబు మాజీ సర్పంచ్ సాంబయ్య కోతి ఉమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తప్పులు లేకుండా నమోదు చేయాలి

ఎంపీడీవో రాజు ఎంపీ ఓ శ్రీనివాస్



**ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల నమోదు తప్పులు లేకుండా నమోదు చేయాలని వెంకటాపూర్ ఎంపీడీవో రాజు, ఎంపిఓ శ్రీనివాసులు అన్నారు వెంకటాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వే నమోదు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు విధిగా కంప్యూటర్ ఆపరేటర్ వద్ద ఉండి నమోదు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఏపిఓ నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్లు, బ్లాక్ ఎన్యుమరేటర్లు, తదితరులు ఉన్నారు.

# మండలంలో కలెక్టర్ పర్యటన

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలో రామ్ నగర్ గ్రామపంచాయితీ,పరిదిలోని ఎల్ బి నగర్ మాన్య తండాలను జిల్లాకలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యటించారు. శుక్రవారం నాడు 50 కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, రామ్ నగర్ గ్రామ పంచాయితీ,ఎల్బి నగర్, మాన్య తండా లను పర్యటించారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోవిందరావు పేట మండలం లోని రామ్ నగర్ గ్రామ పంచాయితీ, ఎల్ బి నగర్, మాన్య తండా లను శనివారం దాదాపు 50 కార్పొరేట్ సంస్థ ప్రతినిధులు పర్యటన నేపథ్యం లో గ్రామ సభలు ఏర్పాటు చేయుటకు కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,మండల అధికారులను ఆదేశించారు. గ్రామము లలో కావాల్సిన వాటర్ ట్యాంకు, స్ట్రీట్ లైట్స్ తదితర సౌకర్యాలు, గ్రామ ప్రజలకు కావాల్సిన ఇంకా ఇతర సౌకర్యాల గురించి, గ్రామ సభలో కార్పొరేట్ సంస్థ ప్రతినిధులకు తెలియ పర్చుటకు ప్రజలకు అవగాహన కల్పించి గ్రామ సభలకు హాజరు కావాల్సిందిగా, తెలియ పరచాలని సూచించారు.ఈకార్యక్రమములో నిర్మాన్ సంస్థ సతీష్, దేవిడ్, తహసీల్దార్ సృజన్ కుమార్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, ఎంపిఓ శరత్, పంచాయితి సెక్రటరీ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతి వేడుకలు

రామన్నపేట, నవంబరు22 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ సాయుధపోరాట యోధుడు రామన్నపేట నియోజవర్గానికి మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డి ఐదవ వర్ధంతిని శుక్రవారం సి.పి.ఐ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యాదగిరిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించిన ఘనత గుర్రం యాదగిరిరెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి బిఆర్ఎస్ నాయకులు

మంగపేట నవంబర్22, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంగపేట మండల ఉపాధ్యక్షులు నాగపురి రాజేంద్రప్రసాద్ గత సంవత్సరం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు శుక్రవారం కమలాపురం గ్రామంలోని వారి స్వగృహంలో ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విషయాన్ని తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, పార్టీ నాయకులు భూక్యా జంపన్నలు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఇటీవలే తలకి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి సత్యనారాయణ ను పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని తెలియజేసారు అనంతరం కమలాపురం గ్రామ మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు తుక్కాని భాగ్యమ్మ భర్త తుక్కాని వెంకట్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు ఈ సందర్భంగా వారి ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎటువంటి కష్టం వచ్చినా పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని తెలియజేశారు. వీరి వెంట పార్టీ నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్, బీ ఆర్టీ యు ములుగు జిల్లా అధ్యక్షుడు ఎస్కె కుర్బన్ ఆలీ,



ఏటూరునాగారం మండలం అధ్యక్షులు గడదాసు సునీల్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, రామాసయం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, పీ ఏ సీ ఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య,గండేపల్లి నర్సయ్య, మంగపేట మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి,పార్టీ సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్,యలవర్తి శ్రీనివాస్,చీకుర్తి సుధాకర్, గుడిసేవ నాగేశ్వరావు, మల్లి కంటి శంకర్,,పగడాల వెంకట్ రెడ్డి, గూడా ఎల్లారెడ్డి, పంజాల సత్యం మరియు సోషల్ మీడియా ఇంచార్జి బీస్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా వుండాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన
పస్రా ఎస్ ఐ అచ్చు కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పసర ఎస్ఐ అచ్చు కమలాకర్ అన్నారు.శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామం లోని వడ్లు కొనుగోలు కేంద్రాలలో వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ ప్రజలకు డ్రగ్స్ నిర్మూలన డ్రంక్ అండ్ డ్రైవ్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. వరి కొనుగోలు కేంద్రాలను పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ తనిఖీ చేపట్టారు, రైతులను ఉద్దేశించి ఈ సందర్భముగ ఎస్ ఐ మట్లాడుతూ,ప్రస్తుతం ఖరీఫ్ పంటలలో భాగంగా వరి కోతలు నడుస్తున్నాయని, వరి కోతలు కోసినాక వడ్లను ధాన్యం కొనుగోలు సెంటర్ లోనే అమ్మాలని, దళరులకు అమ్మి మొసపోవద్దని ,వడ్లు అమ్మిన డబ్బులు బ్యాంకు ఖాతాలో వేస్తారు. కావున తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు కానీ ,ఓటిపి కాని,తెలియని వ్యక్తులు పంపిన లింకులు లింకులకు స్పందన ఇవ్వరాదని,స్పందించొద్దని,ఎటువంటి వ్యక్తిగత డేటా వివరాలుకూడా ఎవరికీ చెప్పొద్దని, అలా చేసినచో మీ బ్యాంక్ అకౌంట్ లో వున్నా డబ్బు పోతుంది అని, పస్రా ఎస్ ఐ అవగాహన కల్పించారు.అదేవిధంగా ప్రజలు అత్యాశకు పోయి సైబర్ నెరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దని సూచించారు.యువత డ్రగ్స్ కు బానిస కావద్దని డ్రగ్స్ వాడకం ద్వారా ఆ వ్యక్తి జీవితం పైనే కాకుండా కుటుంబం పైన కూడా డ్రగ్స్ ప్రభావం ఉంటుందని డ్రగ్ సేవించిన అమ్మిన సరఫరా చేసిన నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.తాగి వాహనాలు నడపవద్దన్నారు. తాగి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గురై విలువైన ప్రాణాలు కోల్పోవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడితే జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా వేస్తామన్నారు. మండలంలోని రైతులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్టయితే తమ దృష్టికి తీసుకురావాలని పసర ఎస్సై అన్నారు.

# మాదిగల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారు

మంగపేట నవంబర్22, ప్రభాతవార్త

మంగపేట మండల కేంద్రంలో మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అని నాయకులు అంబేద్కర్ యొక్క విగ్రహాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసే దాంట్లో డబ్బులు ఇచ్చిన వారి పేర్లను మాత్రమే ఈ శిలాఫలకాల మీద గాని అంబేద్కర్ యొక్క ఉత్సవాలలో గాని కలుపుకుంటామని అంబేద్కర్ సంఘంలో ఉండబడిన సీనియర్ నాయకులు అయినా పెద్దలు మాదిగలను అవమానపాలు చేసినారు అందులో భాగంగానే వారు తీసిన కరపత్రాలలో గాని మాదిగ సామాజిక వర్గాలకు చెందిన నాయకులను గాని గ్రామ కమిటీ అధ్యక్షులను గాని ఆ కరపత్రాలలో పెట్టకుండా మాదిగలను కించపరచడం జరిగింది అదేవిధంగా ఈ మండల కేంద్రంలో మాకు అవమానం జరుగుతుంటే మా మాదిగ సామాజిక వర్గం అందరం కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ యొక్క అంబేద్కర్ సంఘము యొక్క వారిని మేము ప్రత్యేకించి ప్రశ్నిస్తున్నాం ఎందుకంటే మాదిగ సామాజిక వర్గం మంగపేట మండలంలో పూర్తిస్థాయిలో లేరా లేకపోతే ఒకే సామాజిక వర్గం మాల సామాజిక వర్గం నేతకానీ సామాజిక వర్గమే ఉన్నదా అనేది మేము ముక్క కంఠం తోటి ప్రశ్నిస్తున్నాం ఈ మండలంలో దళితుల మధ్య చిచ్చులు పెడుతున్నది అంబేద్కర్ సంఘంలో ఉండబడిన సీనియర్ నాయకులే మాల మాదిగని విభేదాలు తీసి గొడవలకు దారితీస్తున్నారు కాబట్టి అతి త్వరలో మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద మాదిగల నుండి అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడానికి మాదిగలమంతా తీర్మానించుకోవడం జరిగింది అలాగే ఈ మండలంలో మాదిగలు ఆదివాసీల తోటి పూర్వం నుండి కలకలసి వారితోటే ఉంటున్నం కాబట్టి మేము వారికి పూర్తిస్థాయిలో అన్ని విషయాలలో మద్దతుగా ఉంటామని ముక్తకంఠం తోటి మేము తెలియజేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో వేంపల్లి మల్లేష్ మాదిగ పరికి శీను మాదిగ ల.... పెల్లి రవి మాదిగ ఎమ్మెల్యే చందర్రావు మాదిగ గుగ్గిళ్ళ సురేష్ మాదిగ వ్యాసం హరీష్ మాదిగ ఇసంపెల్లి సురేందర్ మాదిగ గుగ్గిళ్ళ నరసింహారావు మాదిగజర్ల రాజు మాదిగ పాలమాకుల సోమనసయ్య మాదిగ గాజర్ల శీను మాదిగ ఎమ్మెల్యే సారయ్య మాదిగ లంజపల్లి రాజు మాదిగ చిట్యాల రాజశేఖర్ మాదిగ లంజపెల్లి పెద్ద శీను మాదిగ లంజపల్లి చిన్న శీను మాదిగ మరియు మాదిగ సామాజిక వర్గం పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

# పంచాయతీ కార్యదర్శి కుటుంబాన్ని పరామర్శించిన అడిషనల్ కలెక్టర్,

టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు
ప్రభుత్వపరంగా అందే బెనిఫిట్స్ను సత్వరమే అందిస్తాం
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం సంపత్ రావు



**ములుగు, నవంబర్ 22 : ప్రభాతవార్త :** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఊకే రమేష్ (36) మరణం నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ధనసరి సీతక్క అనసూయ మరియు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆదేశానుసారం ఎం సంపత్ రావు ఇంచార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎటునాగారం సామాజిక వైద్యశాల నందు మార్చురి వద్ద మృతుల కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఇందులో భాగంగా ఊకే రమేష్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున పొందవలసిన లబ్ధిని సకాలంలో అందజేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట టీ ఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ ఉద్యోగ అధ్యాపకుల ఓటర్ల నమోదు దరఖాస్తుల తిరస్కరణ

ములుగు జిల్లా ప్రభాత వార్త



,క్షేత్ర స్థాయిలో ప్రైవేట్ ఉద్యోగ అధ్యాపకుల ఓటర్ల నమోదు చేసుకున్నవారి దరఖాస్తులను అకారణంగా ఎక్కువగా తిరస్కరించడం పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారి సుదర్శన్ రెడ్డి కి శుక్రవారం వరంగల్ఖమ్మంనల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంపై కూడా ప్రధాన ఎన్నికల అధికారిని సంప్రదించి ఎమ్మెల్సీ ప్రచార విధి విధానాలు కోరగా ఉపాధ్యాయులు ఎవరూ అనధికారికంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ఉపాధ్యాయేతరులు పాఠశాల విరామసమయాల్లో ప్రచారం చేసుకోవాలని సూచించారు. అట్లాగే క్షేత్ర స్థాయిలో ప్రైవేట్ ఉద్యోగ అధ్యాపకుల ఓటర్ల నమోదు చేసుకున్నవారి దరఖాస్తులను కూడా పరిశీలించే విధంగా తగిన ఆదేశాలు జారీచేస్తామనీ ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారని డాక్టర్ వెంకటస్వామి తెలిపారు.

# పేదలపాలిట వరం మునుగోడు ఎమ్మెల్యే సహకారం

మర్రిగూడ,22నవంబర్,ప్రభాతవార్త:

పేదలపాలిట వరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి సహకారం పేదల పెన్నిధిగా నిలిచిందని మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం తమ్మడపల్లి , యరుగండ్లపల్లి గ్రామాల లబ్దిదారులకు ఎమ్మెల్యే సహకారంతో సిఎం రిలీఫ్ఫండ్ చెక్కులను శ్రీనివాస్ అందజేశారు.తమ్మడపల్లి,ఎరుగండ్లపల్లి గ్రామాలకు చెందిన కొట్టం కవిత,వాస భారతమ్మకు 60వేల రూపాయల చొప్పున మంజూరు అయిన చెక్కులను అందజేశారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

**నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో మహాదివ్య పడిపూజ వైభవంగా జరిగింది. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా శుక్రవారం పడిపూజ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా మంత్రోచ్చారణతో నిర్వహించగా పడిపూజ, అన్నదాతలుగా అడ్డగట్ల పద్మచంద్రమౌళి, బాదం అనిల్‌లు ఉన్నారు. ముందుగా దేవాలయంలోని మూలవిరాట్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా కలశ పూజ చేపట్టారు. అనంతరం పడిపూజలో పుష్పాభిషేకం చేపట్టారు. అలాగే అయ్యప్పస్వామి వివిధ రకాల అభిషేకాలు చేపట్టగా అక్కడికి వచ్చిన మాలాధారులు, భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. భజన బృందం చేపట్టిన అయ్యప్పస్వామి సంకీర్తనలు ఎంతగానో అలరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి నామస్మరణలతో అయ్యప్పస్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు మారుమ్రోగింది.

**9వ రోజుకు చేరుకున్న మహా అన్నప్రసాద కార్యక్రమం :** 24వ మండల పూజ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం నాటికి మహాఅన్న ప్రసాద కార్యక్రమం 9వ రోజుకు చేరుకున్నది. అన్నదాతలు అడ్డగట్ల పద్మచంద్రమౌళి, బాదం అనిల్‌లు ఉన్నారు.

**890కి చేరిన అయ్యప్పస్వామి మాలధారణ సంఖ్య...:** శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి దీక్ష చేపట్టే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. శుక్రవారం నాటికి దేవాలయంలో అయ్యప్ప దీక్ష తీసుకున్న వారి సంఖ్య 890కి చేరుకున్నదని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ తెలిపారు. కార్తీక మాసం పూర్తయ్యేలోపు మరో 500 మంది భక్తులు అయ్యప్ప దీక్ష తీసుకుని అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు, పబ్బా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రెటలుగా శ్రీరాముల శంకరయ్య, చకిలం కృష్ణమూర్తి, తక్కపల్లి యుగంధర్ రావు, చంచెరావు, శ్రీనివాస్, దివాకర్, శ్రీనివాస్, అనంతుల రామనారాయణ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిగా యుగేంధర్

**కేసముద్రం, నవంబర్ 22, ప్రభాతవార్త**
ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిగా కేసముద్రం స్టేషన్‌కు చెందిన బిర్రు యుగేంధర్ నియామకమయ్యారు. ఇటీవల నిర్వహించిన ఎంఎస్‌పి, ఎమ్మార్ పిఎస్ జాతీయ, రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో యుగేంధర్ నియామకం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నెట్ బాల్ రాష్ట్ర క్రీడలకు ముస్తాబవుతున్న కల్వల

**కేసముద్రం, నవంబర్ 22, ప్రభాతవార్త**



ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 23 నుండి నిర్వహించనున్న రాష్ట్రస్థాయి నెట్‌బాల్ క్రీడోత్సవాలకు మండలంలోని కలవల గ్రామంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. అండర్ 17 విభాగంలోని విద్యార్థులకు నిర్వహించనున్న ఈ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు ఈనెల 23 నుండి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు సంబంధిత నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులో ఈ క్రీడోత్సవాల్లో పాల్గొననున్నారని తెలిపారు. అదే విధంగా అండర్ 19 విద్యార్థులకు గట్కా క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేయడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈమేరకు క్రీడోత్సవాల నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బండారు నరేందర్, పిడి కొప్పుల శంకర్, పిఎస్‌హెచ్‌ఎం కళ్లెం వీరారెడ్డి, ఆర్ ఏకాంబర్, సదానందం, పిడిలు సిహెచ్ ఐలయ్య, విజయ్‌చందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల ప్రయోజనానికే స్కిల్ యూనివర్సిటీ



**గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**
సి ్కల్ యునివర్సిటీ పేర కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం పెట్టుబడిదారులకు మేలు చేయడానికేనని, ట్రిపుల్ ఐటి లాంటి ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నమని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జలాష్టి రమేష్ ఆరోపించారు. గూడూరులో శుక్రవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలు, బాసర ట్రిపుల్ ఐటీ విద్యాలయాల విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయకుండా రూ.100 కోట్ల వ్యయంతో 57 ఎకరాల స్థలంలో స్కిల్ యునివర్సిటీ ఏర్పాటు వెనక మతలబు ప్రజలు గుర్తెరగాలన్నారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వ విద్యాసంస్థల ఆధునీకరణకు ఉపయోగించే కొత్త విశ్వవిద్యాలయంలో ప్రవేశ పెడుదామనుకున్న అన్ని కోర్సులు వీటిల్లో ప్రవేశపెడితే బాసర ట్రిపుల్ ఐటిలో జరిగే ఆత్మహత్యలు ఆగేవన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలోని ప్రతి హైస్కూల్‌ను గురుకులంగా మారుస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు దానిని అమలు చేయకపోగా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ఆర్భాటంగా వాటికి భూమిపూజలు చేసి వదిలేసారన్నారు. మండల, జిల్లా పరిషత్ పాఠశాలల వ్యవస్థను నిర్వీర్యం చేయడానికే సమీకృత గురుకులాల వ్యవస్థను ముందుకు తెస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో మిగులు అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయకుండా అందులో చదివే విద్యార్థుల జీవితాలతో చలగాటమాడు తున్నారన్నారు. గురుకుల విద్యాలయాలకు స్వంత భవనాలు ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు ప్రత్యేక మెనూ పాటిస్తామని ఇచి ్చన హామీలు నేటికి అమలుకు నోచుకోలేదని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈకె ఆదినారాయణ, శ్రీనివాస్, మేడ జగ్గయ్య, కొత్తగూడ అధ్యక్షుడు తీగల రమేష్ పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్స్ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా పరుశురాములు

**గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**
తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్ పరుశురాములు ఎన్నికయ్యారు. ఈమేరకు శుక్రవారం గూడూరు కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అద్యాపక సిబ్బంది ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ పరుశురాములును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో అన్ని వర్గాల



ఉద్యోగుల హక్కుల సాధనకై తన వంతు కృషి చేస్తానని అనా ్నరు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రెటరీ చిట్టిబాబు, అద్యాప కులు పూర్ణిమ, అరవింద్, శ్రీధర్‌సింగ్, గీత, రమేష్, కృష్ణ, మహేందర్, అనురాధ, సతీష్, దేవేందర్, మమతలతో పాటు అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## హమాలి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**గార్ల, నవంబర్22 ప్రభాతవార్త:**
దొరికి దొరకని పనులతో జీవనం సాగిస్తు తమ కుటుంబాలను పోషించుకుంటున్న హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిత్యం కష్టపడే హమాలి కార్మికులను ప్రభుత్వం అన్ని విధాల ఆర్థికంగా ఆదుకుంటుందని ఆయన పెర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి మోదిప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు. అనంతరం వివిధ పార్టిలకు చెందిన కార్మికులు కాంగ్రెస్‌పార్టి అనుబంధ సంఘం ఐఎన్‌టియుసిలో చేరారు. జిల్లా అద్యక్షులు శ్రీనివాస్, మండల కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు, లు కలిసి సంఘంలోకి చేరిన వారికి పార్టి కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టి నాయకులు బాపనపల్లి సుందర్, యూత్ జిల్లా నాయకులు యాకూబ్‌పాష, అనిల్, కృష్ణ, రాంబాబు, సీతారాములు, సంతోష్, రాందాస్, తదితరులున్నారు.

## ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలి

**కేయూ ఎడ్యుకేషన్, నవంబరు 22 ప్రభాతవార్త :**



మారిన కాలపరిస్థితులలో ఆరోగ్య పరిస్థితులు ఇబ్బందికరంగా మారాయని ఎప్పటికప్పుడు ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సుంకరి జ్యోతి అన్నారు. శుక్రవారం కళాశాలలో మెడికోవర్, శరత్‌కంటి దావఖాన మెడికల్ విభాగం వారి సౌజన్యంతో కళాశాలలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటీవల తరుచుగా గుండెసంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని, కానీ వ్యాధుల నిర్ధారణకు మనం ఆస్పత్రికి పోవడం నిర్లక్ష్యం చేస్తామని దీనివల్ల అనేక ప్రమాదాలు నెలకొంటున్నాయని కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉద్యోగస్తులు విద్యార్తులు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేసుకునే విధంగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరోగ్య శిబిరంలో ఈసీజీ, బీపీ పరిశీలన పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది, ఆరోగ్యపరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మెడికవర్ వైద్యసిబ్బంది డా. చార్లీనా, డా. అశోక్, అనిల్, కుమార్, సురేష్, జ్యోతి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ డా॥ అశ్విని తానాజీ వాకడే**
**ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోగతి పై సమీక్ష**



**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** గ్రేటర్ వరంగల్ మహానగరంలో ఆయా నిధుల కింద చేపట్టి నఅభివృద్ధి పనులను వేగవంతం గా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పట్టణ ప్రగతి, ముఖ్య మంత్రి హామీ నిధులు (సిఎంఎ), జీ ఓ.65 జనరల్ ఫండ్ తదితర పథకాల క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేయడం జరిగిన నేపథ్యం లో బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకొని అట్టి పనులలో వేగం పెంచి పూర్తి చేయాలని ఆదేశించడం తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు డి జీ)పనులను 3 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళిక లు రచించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ లు శ్రీనివాస్, సంతోష్ బాబు, డి ఈ శ్యాంమోహన్ ఏఈ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి గ్రామములో కమిటిలు వేయ్యాలి

**నియోజకవర్గ కార్యదర్శి గొర్రె థామస్**

**ప్రభాతవార్త ఎల్కతుర్తి :** మండల కేంద్రంలో అంబేద్కర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొర్రె థామస్ మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నియోజకవర్గంలోని 7 మండలలో ఉన్నా అంబేడ్కర్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల ను కలుపుకొని ప్రతి గ్రామంలో కమిటీలు వేసుకొని రాజ్యాంగ నిర్మాత మహానయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అలాగే పోటి తత్వం లేకుండా ఏకగ్రీవంగా చేసుకునే విధానమును పాటించి రాజకీయ నాయకులకు అతీతంగా ఉండి సమయస్ఫూర్తిని పాటించి ఎన్నుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు.



## శనివారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ రద్దు

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** వరంగల్ జిల్లా లోని దివ్యాంగుల తోపాటు వయోవృద్ధులకు శనివారం ప్రత్యేకంగా నిర్వహించే గ్రీవెన్స్ రద్దు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు శనివారం నవంబర్ 23,2024 రోజున స్పెషల్ గ్రీవెన్స్ రద్దు చేయబడినదని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ప్రజాపాలన విజయోత్సవం

**2024 ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా పై సమీక్ష సమావేశం**
**జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**






**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రజాపాలన విజయోత్స్నవ 2024 సందర్భంగా నవంబర్ 26న ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా పై ఏర్పాటు చేసి నసమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని జిల్లా అభివృద్ధిలో 2025 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి ఉపాధి పనుల క్యాలెండర్ ను రూపొందించుటకు దిశా నిర్దేశం చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ ఆ పనులను ఆయా స్కీం ల ద్వారా చేయించాలని, పంచాయతీరాజ్ నిధుల నుంచి చేయించిన పనులను అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని అన్నారు. అలాగే ఎక్కడైనా నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మండలాలను, గ్రామాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ గ్రామానికి ఏది అవసరం ఉంటుందో ముందస్తు ప్రణాళికలతో నివేదికలు తయారుచేసి ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు చేపట్టాలని సంబంధిత ఎంపీడీవోలు ఏపీవోలకు సూచించనైనది.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో ప్రతి గ్రామం ఒక గంగాదేవిపల్లిగా రూపు దిద్దుకునేలా ప్రణాళికల రూపొందించి పనులు చేసినట్లయితే హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తించబడుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలను ఎంపీఓ లను ఉద్దేశించి మాట్లాడారు.నవంబర్ 26న పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఇందిరా మహిళ శక్తి, ఉపాధి భరోసా కింద చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండలాలలోని ప్రతి గ్రామం ని సందర్శించి ఏ స్కీముల కింద ఏ పనులు చేపట్టొచ్చు అనేది దానిపైన దిశ నిర్దేశం చేయడమైనది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్య దేవి, జడ్పీ సీఈఓ రాం రెడ్డి, డిపిఓ కల్పన, జిల్లా ప్రణాళిక అధికారి గోవిందా రాజన్ , సంబంధిత మండలాలఎంపిడివో లు, ఏపీవోలు ఈసీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కుడా వైస్ చైర్మన్ ను సన్మానించిన రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య సభ్యులు

**కాళోజి కళా క్షేత్ర నిర్మాణంలో కుడా వైస్ చైర్మన్ కృషి అనిర్వచనీయం**

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య సభ్యులు కుడా వైస్ చైర్మన్/ బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ను బల్దియా ప్రధాన కార్యాలయంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భం గా రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా కే తలమానికంగా కాళోజి కళా క్షేత్ర నిర్మాణాన్ని చేపట్టి ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించడం వల్ల కళాకారులకు కళా ప్రదర్శనలు నిర్వహించడానికి గొప్ప వేదిక గా మారిందని కళా క్షేత్ర నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు నిరంతరం పర్యవేక్షించి కృషిచేసిన వైస్ ఛైర్మెన్ కు కళాకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య అధ్యక్షులు ఆకుల సదానందం, వరంగల్ హనుమకొండ జనగామ జిల్లాల నాటక సంఘ సమాఖ్య అధ్యక్షులు రమేష్ బిక్షపతి రవీందర్ రాష్ట్ర ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు జనార్ధన్ రాష్ట్ర పరిశీలకులు బాలాజీ వరంగల్ హనుమకొండ జిల్లాల కోశాధికారులు ప్రసాద్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఐఎంఏ జనరల్ సెక్రటరీగా డాక్టర్ అజిత్ మహమ్మద్



**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** ఇటీవల జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలలో ప్రముఖ సీనియర్ ఫిజీషియన్, డయాబెటలాజీస్ట్ డాక్టర్ అజిత్ మహమ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రజా వైద్యుడు గా కొనసాగుతూ జిల్లా ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అజిత్ మహమ్మద్ కు జనరల్ సెక్రటరీ పదవి వరించడం పై పలువురు సీనియర్ వైద్యులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## గౌడ కులస్తుల ఆధ్వర్యములో వన భోజనం ఏర్పాటు

**అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్, ఊట్కూరి కార్తీక్ గౌడ్**



**ప్రభాతవార్త ఎల్కతుర్తి :** మండల కేంద్రంలో గో. ప సంఘం జిల్లా.అధ్యక్షులు చిర్ర.రాజు మండల అధ్యక్షులు ఉటుకూరి కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నీ గౌడ కులస్తులతో పాటు అన్ని కులస్తులకు గో.ప. సంఘం ఆధ్వర్యంలో శ్రావణ మాసంలో ఏర్పాటు చేయుటకు మహేశ్వరి రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో ఈ నెల 24 చిల్డ్రన్ పార్కులో వనభోజన కార్యక్రమం ఉంటుందని మీడియా ద్వారా వివరించారు ఉమ్మడి జిల్లాలోని రోడ్డు క్లాసులు ఇతర కులాస్తులు తప్పకుండా హాజరు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమానికి న్మత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని మత్రులు ఎమ్మెల్యే లు ఎంపీలు ప్రజా ప్రతినిధులు స్థానిక గౌడ్ సంఘ ప్రతినిధులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు... ఈ కార్యక్రమములో మండల అద్యక్షులు కార్తీక్ గౌడ్. గోడిశా ల. కుమార్ గౌడ్ ఉట్కూరి రాములు వినయ్ గౌడ్ చిట్టి గౌడ్ విక్రమ్ గౌడ్ రాజ కొమురయ్య గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రం ఆవిష్కరణ

**భీమదేవరపల్లి నవంబర్ 22:** భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రిక తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు ఆవిష్కరించారు. శుక్రవారం రోజున కొత్తకొండ గ్రామంలోని వీరభద్ర దేవస్థానం ప్రాంగణంలో తెలంగాణ అంబేద్కర్ ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ముఖ్యఅతి హాజరై కరపత్రం ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని సందర్భంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో ఈ నెల నవంబర్ 26న భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర హుస్నాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల్లోని యాత్ర కొనసాగిస్తూ మొదట ఎలుకతుర్తిలో ప్రారంభమై హుస్నాబాద్ పట్టణంలో యాత్ర చేరుకుంటుందని అన్నారు. భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు అనుకూలంగా ఉన్న మనువాదులు రాజ్యాంగాన్ని మార్చాలని బహిరంగంగా ప్రపంచం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత అయినఅంబేద్కర్ పుట్టినరోజును ప్రపంచ జ్ఞాన దినోత్సవం గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు తొందరీ ఎల్లన్న కండేసుధాకర్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వ్యాక రమేష్ చె ప్యాల ప్రభాకర్ పిడిశెట్టి కనకయ్య ఉప్పుల కుమారస్వామి గుగులోతు లక్ష్మణ్ నాయక్ ప్రభాకర్ కిరణ్ ఎర్ర కార్తీక గంగారపు రాజయ్య బుర్ర రంజిత్ అల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులు పాజిటీవ్ ధృక్పథంతో ముందడుగు వేయాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త :*



దివ్యాంగులు ఆత్మనూన్యతా భావాన్ని విడనాడాలని అలాగే పాజిటీవ్ ధృక్పథంతో సమాజంలో ముందు అడుగు వేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని మినీ స్టేడియంలోఅంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా మహిళా శిశు సంక్షేమం దివ్యాంగుల సంక్షేమం వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రీడలు ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మనూన్యతా భావాన్ని విడనాడాలని అలాగే పాజిటీవ్ ధృక్పథంతో సమాజంలో ముందు అడుగు వేయాలని కలెక్టర్ సూచించారు. రన్నింగ్, షార్ట్‌పుట్, క్యారమ్స్ చెస్ వంటీ క్రీడలు ఏర్పాటు చేయడమే కాక అందులో పాల్గొన్ని దివ్యాంగులకు స్ఫూర్తిని కలిగించారు. షటిల్ బ్యాడ్మెంటిన్ కోర్టును పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగత్వం అనేది శరీరానికే గాని మనసుకు కాదన్నారు. ఏ రంగంలోనైనా మనసుపెట్టి పనిచేస్తే విజయం సాధిస్తామన్నారు. దివ్యాంగులు ఆత్మ నూన్యతా భావాన్ని విడనాడాలని, పాజిటీవ్ ధృక్పథంతో సమాజంలో ముందడుగు వేయాలన్నారు. ప్రభుత్వ పరంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనాలని తోటి దివ్యాంగులను చైతన్యవంతులను చేయాలన్నారు. దివ్యాంగులు దైవ స్వరూపులని, వికలాంగుల మన్న భావన విడనాడి ఆత్మవిశ్వాసంతో ఉన్నతస్థానానికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారిని ఫ్లోరెన్స్ జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## బ్యాంకుల్లో భద్రత ప్రమాణాలు పాటించాలి

*తరిగొప్పుల, నవంబరు 22 ప్రభాతవార్త :*



బ్యాంకుల్లో సెక్యూరిటీ తప్పకుండా ఏర్పాటు చేసుకుని భద్రత ప్రమాణాలు పాటించాలని ఏసీపీ పార్థసారథి బ్యాంక్‌ల అధికారులకు సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏపీజీవీబీ, డీసీసీ, ముత్తూట్ బ్యాంకులను ఏసీపీ సందర్శించారు. బ్యాంకుల సేఫ్, సెక్యూరిటీపై బ్యాంక్ మేనేజర్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బ్యాంకుల్లో సీసీ కెమెరాలు పెట్టుకొని ప్రతీరోజు మానిటరింగ్ చేయాలని, సెక్యూరిటీ గార్డ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాంకులో ఏ సంఘటన జరిగినా అలారం సిస్టమ్ పనిచేసే విదంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకులలో ఏదైనా సంఘటన జరిగితే కేసుల పరిశోధనలో బ్యాంకు అధికారులు సహకరించాలని సూచించారు. ప్రజలు దాచిపెట్టుకున్న బంగారం డబ్బులు కాపడడానికి సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. సీసీ కెమెరాలు బ్యాంక్ ఇన్‌సైడ్, ఔట్‌సైడ్ మెయిన్‌రోడ్డుపై కూడా ఏర్పాటు చేస్తే ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను పట్టుకోవడానికి ఉపయోగపడుతాయని తెలిపారు. బ్యాంకు మేనేజర్లు సంబంధిత పోలీసు అధికారుల సెల్‌నంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఏదైన సంఘటన జరిగితే త్వరగా సమాచారం ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కాసర్ల రాజయ్య, బాలాజీ బ్యాంకుల మేనేజర్లు సత్యనారాయణ, వెన్నెల, తిరుపతి బ్యాంకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో పనులు పూర్తికావాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



నర్సింగ్ కాలేజీ మరమ్మతు పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. రూ.23కోట్లతో జనగామ జిల్లాకు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ మంజూరైన విషయం విధితమే. ధర్మకంచలోని ఎస్సీ బాలికల వసతి గృమ సముదాయంలోని పై అంతస్తును నర్సింగ్ కాలేజీకి కేటాయించిన నేపథ్యంలో దానికి సంబంధించి జరుగుతున్న మరమ్మతు పనులను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరమ్మతు పనులు అన్ని పక్కాగా జరగాలన్నారు. వారం రోజుల్ల పనులన్నీ కూడా పూర్తి కావాలని తెలిపారు. తరగతి గదుల్లో ఉండాల్సిన చైర్, ఫర్నీచర్, పాన్స్ తదితర అన్నిసదుపాయాలు బాగుండాలని వాష్ రూమ్స్, కిచెన్ రూమ్‌లలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. అలాగే గదులన్నింటికి పెయింటింగ్ కూడా వేయించామన్నారు. ఈకార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా, మున్సిపాలిటీ డిఈ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రతిష్టను కాపాడాలి..

**- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

*జనగామటౌన్, నవంబరు 22 ప్రభాతవార్త :*



ప్రపంచ దేశాలలో భారతదేశ ప్రతిష్టను దిగజార్చిన దేశ ప్రధాని మోడీ అత్యంత సన్నిహితుడు ఆదానిపై అమెరికాలో క్రిమినల్ కేసు నమోదు చేయడం దేశ ప్రతిష్టకు భంగం వాటిల్లిందని, తక్షణమే ఆదానీనీ అరెస్టుచేసి దేశ ప్రతిష్టను మోడీ కాపాడాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జనగామ పట్టణంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో రావుల సదానందం అధ్యక్షతన జరిగిన సీపీఐ జనగామ జిల్లా సమితి సమావేశంలో శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేవ ప్రధాని మోడీ అత్యంత సన్నిహితుడు దేశసంపదను కొల్లగొట్టిన ఆదాని గురించి పట్టించుకోని మన ప్రధానమంత్రి చర్యల వల్లనే ఇటువంటి నేరాలకు పాల్పడడం జరుగుతుందన్నారు. దేశ ప్రధానికి ఏమాత్రం దేశం మీద గౌరవం ఉన్నా తక్షణమే ఆదానీని అరెస్టుచేసి తన నిజాయితీని నిరూపించుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున సీపీఐ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి, పాతూరి సుగుణమ్మ, ఆదిసాయన్న, ఆకుల శ్రీనివాస్, సొప్పరి సోమయ్య,, యాదగిరి, ప్రశాంత్, కనకయ్య, రాజు, అరుణ, మధు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

*జనగామ టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త :*



మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపన లక్ష్యంగా నెహ్రూ యువకేంద్రం వరంగల్, జనగామ తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మాదకద్రవ్యాల నియంత్రణపై జనగామలోని సోషల్ వెల్ఫేర్ కళాశాల సెమినార్ హాల్లఓ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరావు, జిల్లా ఆరోగ్యశాఖ డీఎం అండ్ హెచ్‌ఓ మల్లికార్జునరావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఆరోగ్య కార్యాలయం నుంచి డీఎం అండ్ హెచ్‌ఓ మల్లికార్జునరావు, సైక్రియాట్రిస్ట్ సిద్ధార్థరెడ్డి, నికిత ఫిజికాలజిస్ట్ వక్తలు మాట్లాడుతూ యువతకు మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. పీపీటీ ప్రజంటేషన్‌తో యువతకు మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువతతోపాటు విద్యార్థుల జీవితాలలో ఎలాంటి అనార్థలు జరుగుతాయో వివరించారు. ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని, మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. తమ చుట్టూ పక్కల ఎవరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్‌కు, హెల్ప్‌లైన్ నంబర్ 1933కి తెలువాల్సిందిగా యువతను కోరారు. అనంతరం పాల్గొన్న యువతతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర అధికారి బానోతు దేవీలాల్, మాజీ వలంటీర్ రాజేందర్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది అన్వేజ్ విద్యార్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## స్ట్రీట్ కాజ్ గ్రేట్ స్వచ్ఛంద సేవాసంస్థ 8లక్షల వస్తువుల వితరణ


*బచ్చన్నపేట, నవంబరు 22 ప్రభాతవార్త :*



స్ట్రీట్ కాజ్‌గ్రేట్ స్వచ్ఛంద సేవాసంస్థ సహకారంతో కీర్తిశేషులు జిల్లెల అరుణ జ్ఞాపకార్థం జిల్లెల సిద్దారెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట గ్రామంలో వీధి దీపాలు, ప్రభుత్వ దవాఖాన, ఎపీఎస్ఎస్సీ ఇందిరనాగర్ స్కూల్ లో 8లక్షల విలువగల వస్తువుల సహాయార్థ కార్యక్రమం ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనగామ డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అందచేశారు. ఈకార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, నల్లగోని బాలకిషన్, జంగిటి విద్యానాథ్, నిడిగొండ శ్రీనివాస్, బండకింది హరిబాబు, వేముల వెంకట్, మసూద్, జ్యోతిభాస్కర్, బత్తిని వెంకటేష్, గౌడ్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ మండల సమావేశం

*తరిగొప్పుల, నవంబరు 22 ప్రభాతవార్త :*



బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసన అధ్యక్షతన పార్టీ సమావేశం మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్ పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగి ఉందని, తెలంగాణలోరాబోయే రోజుల్లో అధికారం చేపడుతుందని, దీనికి కార్యకర్తలు ప్రతీ ఒక్కరు సైనికుడిలా పనిచేయాలని కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మచారి, మండల ఉపాధ్యక్షులు కొన్నెరాజు, బూత్ అధ్యక్షులు బెల్లం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం

*కేయూ ఎడ్యుకేషన్, నవంబరు 22 ప్రభాతవార్త :*



క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం అని కేయూ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం నుంచి నిర్వహించిన కేయూ ఇంటర్ కాలేజీయేట్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తూ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ క్రీడాకారులు తమలో క్రీడాస్ఫూర్తిని కొనసాగిస్తూ జాతీయ స్థాయి పోటీలలో ముందుస్థానాల్లో ఉండాలని కోరారు. శుక్రవారం జరిగిన టోర్నమెంట్‌ను వైస్ ఛాన్సలర్ టాస్ వేసి ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ వాగ్దేవి ఫార్మసీ కాలేజీ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, వాగ్దేవి కాలేజీ ప్రిన్సిపాల్ డా.అమరవాది శేషాచలం తదితరులు పాల్గొన్నారు.

# మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొన్నం రాజు ముదిరాజ్ నియామకం

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొన్నం రాజు ముదిరాజ్ నియామకమయ్యారు. శుక్రవారం మెపా టీజీ మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర) రాష్ట్ర కార్యాలయంలో అమ్మగారి శ్యామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మరియు ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ సమక్షంలో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రాజుపల్లి గ్రామానికి చెందిన విద్యావేత్త, అధ్యాపకులు పొన్నం రాజు ముదిరాజ్‌ని మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు నియామకం చేశారు. ఈ సమావేశానికి మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పొన్నం రాజు ముదిరాజ్‌కు నియామక



పత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైనా రాజు ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం రిజర్వేషన్ సాధన కోసం కృషి చేస్తామని రాష్ట్రంలో ముదిరాజ్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని వరంగల్ జిల్లాలో అన్ని మండలాల్లో పర్యటించి అందరినీ ఐక్యం చేస్తానని ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ సమావేశ ముఖ్య అతిథి మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ముదిరాజులు ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, తాళ్ల రవీందర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్, కట్ల విజయ్, ఆళ్ల నరేష్, ఈరబోయిన వినోద్, కూతురు రాజు, పిట్టల రమేష్, దండు చిరంజీవి, పెండ్యాల కృష్ణ, చిరుత వెంకటేశ్వర్లు, తోట రమేష్, సురేష్, దుండి అశోక్‌లతో పాటు ముదిరాజ్ కుల బందువులు పాల్గొన్నారు.




నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## భూ తగాదాల విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

ఖానాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త

భూ తగాదాల విషయంలో ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగిన సంఘటన మండలంలోని బుధరావుపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం బుధరావుపేట గ్రామంలోని మోడల్ స్కూల్ దగ్గర 2008 సంవత్సరంలో భూమిని కొనుగోలు చేశారు. ఎవరి భూమిని వాళ్ల సరిహద్దులు నిర్వహించుకోవడంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమములో శుక్రవారం కూడా ఇరువర్గాల మధ్య ఘర్షణ తీవ్రం కావడంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకొని ఇరువర్గాలను సమూదాయించి పంపించారు. ఇరువర్గాలు ఒకరిమీద ఒకరు పిటిషన్ ఇచ్చినట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

## మతిస్థిమితం లేని ఒంటరి మహిళకు వసతి కల్పించిన సఖి కేంద్రం

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



మతిస్థిమితం లేని ఒంటరి మహిళకు సఖి కేంద్రం వరంగల్ వారు వసతి కల్పించారు. శుక్రవారం నర్సంపేట మండలం సంజీవ్‌నగర్‌కు చెందిన మతిస్థిమితం లేని మద్దెల గోపమ్మ(29) వివరాల్లోకి వెళ్ళగా తన అమ్మానాన్న ఇద్దరు చనిపోయారు. తోబుట్టువులు ఎవరూ లేరు. తనకి చిన్నతనంలోనే తలకి బలమైన దెబ్బ తగిలి అప్పటినుంచి మానసిక స్థితి బాలేదని చుట్టుపక్కల వాళ్ళు తెలియజేశారు. గత పది రోజుల కిందట తన తల్లి చనిపోవడంతో అనాధగా మిగిలిన ఆ మహిళను చూసి ఆ కాలనీ సభ్యులు పాస్టర్ రూబెన్ సఖీ సెంటర్ వరంగల్ వారిని ఆశ్రయించగా సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ వల్లే శ్రీలత వెంటనే స్పందించి వారి స్టాఫ్ అయిన కేస్ వర్కర్ తిరుమల మరియు సిబ్బందిని నర్సంపేటకు పంపించి స్థానికుల మరియు పోలీస్ శాఖ ఎస్సై అరుణ్ సహాయంతో మద్దెల గోపెమ్మను రెస్క్యూ చేయటం జరిగింది. అలాగే తనకు శాశ్వత వసతి కూడా కల్పించారు. అలాగే ఇందులో భాగంగా సఖి సెంటర్ సేవల గురించి సఖి కేస్ వర్కర్ తిరుమల మాట్లాడుతూ సఖి సెంటర్ ద్వారా బాధిత మహిళలకు 24/7 ఉచితంగా మహిళలకు మరియు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్, పోలీస్ సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయం, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని మరియు అత్యవసర పరిస్థితులలో బయటకు రాలేని మహిళలు మహిళా హెల్ప్‌లైన్ 181కి కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని చెప్పారు.

## ధాన్యం కాంటాలు ఆలస్యం చేయడం తగదు

చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



వరి ధాన్యం కాంటాలు వేయడంలో ఇంత నిర్లక్ష్యం తగదని మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. చెన్నారావుపేట పాత సొసైటీ ఆవరణలో ఉన్నటువంటి ధాన్యం రాశులను శుక్రవారం సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పాలకవర్గం యంత్రాంగం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి చేతులు దులుపుకున్నారన్నారు. కేంద్రాలు ఏర్పాటు చేసి రోజులు గడుస్తున్న ఇప్పటివరకు కాంటాలు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆరుగాలం శ్రమించి ధాన్యం పండించే రైతులు కాంటాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రుణాల పంపిణీలో ఉన్న యంత్రాంగం కాంటాలు ఎందుకు చేయడం లేదన్నారు. రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ధాన్యం కాంటాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచాలి

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి ఆర్థిక, రాజకీయ, సాంఘీక, సాంస్కృతిక రంగాలలో వెనుకబడిన బీసీ-ఏ కులాలకు రాజకీయ రిజర్వేషన్ 15 శాతం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం చైర్మన్ బూసాని వెంకటేశ్వర్లుకు వరంగల్ జిల్లా అడ్హక్ కమిటీ వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి నది తీర ప్రాంతంలోని బెస్త, గుండ్ల బెస్త, రజక, నాయిబ్రాహ్మణ, బోయ, వడ్డెర, మేదర, పూసల, గంగిరెద్దుల, జోగిని 57 కులాల రాజకీయ పదవులకు దూరంగా ఉన్నాయి. వీరికి రాజకీయ రిజర్వేషన్ కల్పించినప్పుడే బీసీ-ఏ వారు రాజకీయంగా విద్యావంతులుగా ఎదుగుటకు కారణమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అడ్హక్ కమిటీ కన్వీనర్ గుంటి కిషన్, కో కన్వీనర్, జిజుల విజయ్‌ప్రకాష్, బీసీ ఏ కులాల కార్యదర్శి డా. బయ్య సాంబమూర్తి, జీజుల సాగర్, డా. సాంబయ్యలు పాల్గొన్నారు.

## తెలంగా రాష్ట్ర ఉద్యమకారుల సమితి ఆవిర్భావం

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి(టిఆర్‌యుఎస్) అనే సంఘాన్ని అన్ని మండలాల ఉద్యమకారులు నూతనంగా ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం బాధ్యులు పేర్కొన్నారు .తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా ఉద్యమాల గడ్డ అయిన నర్సంపేట నియోజవర్గంలో టిఆర్‌యుఎస్ స్థాపించడం జరిగింది. ఈ యొక్క సంఘం ఉద్యమకారుల హక్కుల కోసం నిరంతరం పాటు పడుతుంది. 2001 నుండి ఉద్యమంలో పని చేసి నష్టపోయినా ఉద్యమకారులు అందరికీ అండగా ఉంటుంది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు మేనిఫెస్టో ప్రకారంగా ఇచ్చిన హామీలను అమలు పరుచుటకై టిఆర్‌యుఎస్ నిరంతరం పోరాటం చేస్తుంది. త్వరలో గ్రామ, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసుకుంటామన్నారు. నర్సంపేటలో మొదలైన టిఆర్‌టియు రాష్ట్ర వ్యాప్తంగా స్థాపించబడి హక్కుల కోసం ఉద్యమిస్తుందన్నారు. ఈ సంఘం ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తుంది. ఈ కార్యక్రమంలో మచ్చిక నర్సయ్య గౌడ్, దార్ల రమాదేవి, బైరి తిరుపతిరెడ్డి, గుండెకారి రంగారావు, కుంచారపు వెంకటరెడ్డి, గాదె భద్రయ్య, గాదె జనార్ధన్ రెడ్డి, అప్పాల సుదర్శన్, ద్యాగ శ్రీనివాస్, పులిగిల్ల యాదగిరి, సుధాకర్, గవర్ నాయక్, సాంబయ్య, సురేష్, శ్రీనివాస్, విద్యాసాగర్, కృష్ణ, రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

నెక్కొండ, నవంబర్ 22, ప్రభాతవార్త



ధనలక్ష్మి మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో శుక్రవారం చంద్రుగొండలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నాకేశవులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్, చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్డే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్వాసన నుండి గ్రామ ప్రజలను కాపాడండి

దుగ్గొండి, నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని తొగర్రాయి గ్రామంలో నిర్మించిన అక్షర ఫౌల్ట్రీఫామ్ నుంచి వచ్చే దుర్వాసన వల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని వరంగల్ జిల్లా కలెక్టర్‌కు తొగర్రాయి గ్రామ ప్రజలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ అక్షర ఫౌల్ట్రీఫామ్‌తో చిన్నపిల్లలు, వృద్దులు అనారోగ్యానికి గురి అవుతున్నామన్నారు. వ్యవసాయ పనులకు కూలీలు ఎవరు రావడం లేదన్నారు. మరో నూతన నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. అక్షర ఫౌల్ట్రీ యాజమాన్యానికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని తొగర్రాయి గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.



# స్ట్రక్చర్ మీటింగ్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

**ఈనెల 28న సింగరేణిలో స్ట్రక్చర్ మీటింగ్**

**ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్**



*భూపాలపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త*

ఈనెల 28న జరిగే స్ట్రక్చర్ మీటింగ్లో అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఫైవ్ ఇంక్లైన్లో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్ లో బ్రాంచ్ కార్యదర్శి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై స్ట్రక్చర్ మీటింగ్ లో నిర్వహించే సమస్యలపై కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం గా ఉన్న ఏ ఒక్కరోజు స్ట్రక్చర్ మీటింగ్ లు జరగలేదని, ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలవడంతోనే స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించి కార్మిక సమస్యలను పరిష్కరించబోతున్నామని అన్నారు. జె బి సి సి కి సంబంధం లేకుండా ఇచ్చే అలవెన్స్ ను కార్మికులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సింగరేణిలో ఇన్సెంటివ్ పాలసీని అమలు చేయాలని దాంతో ఉత్పత్తి పెరుగుతుందని పేర్కొన్నారు. కార్మికుల పిల్లలకు మెరిట్ స్కాలర్షిప్ ఇవ్వడం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యాజమాన్యాన్ని కోరడం జరిగిందని తెలిపారు. బాయిల మీద నడిపే క్యాంటీన్లను కార్మికులతో నడపాలని నాణ్యమైన టిఫిన్ కార్మికులకు అదే విధంగా యాజమాన్యాన్ని కోరడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల ఎంతో కాలం నుండి ఎదుర్కొంటున్న మారుపేరు సమస్యను పరిష్కరించే దిశగా ఏఐటియుసి యాజమాన్యానికి వివరించడం జరిగిందని పేర్కొన్నారు. అట్లాగే డిస్మిస్ కార్మికుల సమస్యను పరిష్కరించే విధంగా గుర్తింపు సంఘంగా యాజమాన్యం కోరడం జరిగిందని, డిస్మిస్ కార్మికులను కూడా ఉద్యోగంలోకి తీసుకోవాలని అన్నారు. భూపాలపల్లి స్థాయిలో స్ట్రక్చర్ మీటింగులు ఉంటాయని వాటిని కూడా కార్మికులతో చర్చించి అనేక పెండింగ్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ఏఐటీయూసీ బాధ్యత తీసుకుంటుందని అన్నారు. నిరంతరం గుర్తింపు సంఘంగా కార్మిక సమస్యలను పరిష్కరించే దిశగా అనేక ప్రయత్నాలు చేయడం జరుగుతుందని కార్మికులం ఏఐటియుసిని ఆదరించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ గేట్ మీటింగ్లో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా, పి నారాయణ, మూర్తి, వై ప్రకాష్, శ్రీకాంత్, అఖిల్, ఎన్ సత్తి, వి రాజేందర్, బి రాయమల్లు, ఎం సుధాకర్, సిహెచ్ రామచందర్, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బెదిరించి చందాలు వసూలు చేస్తున్న ఏఐటియుసి

*భూపాలపల్లి, నవంబర్22, ప్రభాతవార్త*



సింగరేణి కార్మికులను బెదిరింపులకు గురిచేస్తూ ఏఐటియుసి బలవంతంగా చందాలు వసూలు చేస్తుందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు కార్మికులకు సంబందించిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా కార్మికులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు వడ్డీ లేకుండా 20 లక్షల రుణం ఇప్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. పెర్క్స్ పై ఆదాయపు పన్ను నుండి మినహాయింపు చేయిస్తామని, మారు పేర్ల సమస్యను పరిష్కరిస్తామని ఇటువంటి అనేక సమస్యలను నెరవేర్చుతామని నమ్మబలికించి నేడు గొంతు కోస్తున్నారని విమర్శించారు. ఏడాది కాలంలో కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కేవలం గుర్తింపు పత్రం రాలేదంటూ బుకాయిస్తూ ఏఐటియుసి నాయకులు మాత్రం పైరవీలు మాత్రం చేసుకున్నారని అన్నారు. అంతే కాకుండా ఇటివల కార్మికుల వేతనాల నుండి 500 చొప్పున గుడి కమిటీల కోసం అంటూ కోత విధించారని, సింగరేణి వ్యాప్తంగా సుమారు 2 కోట్లు కార్మికుల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా భూపాలపల్లి ఏరియాలో సభ్యత్వం పేరుతో కార్మికులను బలవంతంగా ఒత్తిడి చేస్తూ నెలకు రూ. 50 చొప్పున చెల్లించాలని బయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. సభ్యత్వం రాయని కార్మికులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, గతంలో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా కొనసాగిన సమయంలో కార్మికుల నుండి ఎటువంటి సభ్యత్వం తీసుకోలేదని గుర్తు చేశారు. ఇటువంటి దోపిడి సంఘాలకు కార్మికులు గుణపాఠం చెప్పాలని బడితెల సమ్మయ్య కోరారు. ఈ సమావేశంలో నాయకులు బాషణపల్లి కుమారస్వామి, రత్నం అవినాష్, అన్నాడి మల్లారెడ్డి, సురేష్, నరేష్, రమేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుల అరెస్టు

*పాలకుర్తి, నవంబరు 22 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన జోగు అబ్బయ్య కాళీ ప్రదేశంలో, పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి ఆరుమంది పేకాట రాయులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఎస్ఐ డి.పవన్‌కుమార్ వారివద్దనుంచి రూ.2270 నగదు, ఐదు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసి నట్లు తెలిపారు. దాడుల్లో పోలీస్ సిబ్బంది సంపత్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి నూతన బ్రాంచీ కమిటీ ఏర్పాటు

*భూపాలపల్లి, నవంబర్22, ప్రభాతవార్త*

సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) భూపాలపల్లి బ్రాంచీ కమిటీని నియిమించినట్లు వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియా బ్రాంచీ కమిటీని నియమించామన్నారు. బ్రాంచీ కార్యదర్శులుగా బొడ్డు అశోక్ (కేటికే 6 కోల్‌కట్టర్), షేక్ హుస్సేన్ (కేటికే ఓసీపీ 02 జూనియర్ అసిస్టెంట్), కుడుదుల శంకర్ (కేటికే 8 కోల్‌కట్టర్), రవికిరణ్ (కేటికే 5 కోల్‌కట్టర్), సిహెచ్ రమేష్ (ఏరియా ఆసుపత్రి అసిస్టెంట్ సూపరెండెంట్), అలీమ్ (కేటికే 8 హెడ్‌ఓవర్‌మెన్), అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీలుగా కుడుదుల రాయమల్లు, కే బాలరాజు, శనిగరం శ్రీనివాస్, కే సంతోష్, ఎస్‌కే బాబుమియా, శంకర్‌రెడ్డి, కార్యాలయం ఇంచార్జీగా శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎడ్ల రాజేందర్, గారే ప్రభాకర్, ఆర్ నాగరాజు, ఎం శ్రీనివాస్, మల్లేష్, కొచ్చేర్ల రవికుమార్, దుర్గం రవి, ఆర్ శ్రీకాంత్, రామన్న, సజ్జనపు అశోక్, ఎం రాయగట్టు, బి రాములు, దర్మయ్య, పైడీ, ఉదయ్, కే సుధాకర్‌లను నియమించట జరిగిందని వివరించారు.

## పలు సామాజిక అంశాలపై పోలీసుల కళాజాత

*నెక్కొండ, నవంబర్ 22, ప్రభాతవార్త*

సమాజంలో చోటు చేసుకుంటున్న పలు అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకై జాగృతి పోలీస్ కళాబృందం శుక్రవారం కళాజాతతో ప్రజలకు అవగాహన కల్పించారు.సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు నెక్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిరెడ్డిపల్లి గ్రామంలో చదువు,రోడ్డు ప్రమాదాలు,డయల్ 100,ఈవ్ టీజింగ్,సీసీటీవీ కెమెరాలు,షీటీమ్స్ ,మరియు మూడ నమ్మకాలపై మ్యాజిక్ షో,గుట్కా,గంజాయి,డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా మరియు సైబర్ క్రైమ్స్ నాటిక ద్వారా ప్రదర్శన చేస్తూ 1930సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ గురించి అవగాహన పరిచారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ ఎస్సై మహేందర్, హెడ్ కానిస్టేబుల్, ఆఫీసర్స్ మరియు కళాబృందం ఇంచార్జి నాగమణి, సభ్యులు హెచ్‌డిఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, పిసి రత్నయ్య, హెచ్‌జిఎస్, శ్రీనివాస్, విక్రమ్రాజ్, నారాయణ, చిరంజీవి, మరియు గ్రామ ప్రజలు 300 మంది పాల్గొన్నారు.







జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలి

**తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు స్వామి**

*ప్రభాతవార్త, రేగొండ :*



గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాలస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎరుకల కులస్తులు ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కులస్తులను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో, జిల్లాల స్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ లను నియమించాలని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి దాని ద్వారా ఎరుకల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు**

*కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త*



స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష ప్యాడ్ల లను డిసిసి అధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి సహకారముతో అందచేశారు. ఈకార్యక్రమములో వక్తలు నవీన్ రావు , గద్దె సమ్మిరెడ్డి , వంశవర్ధన్ రావు గార్లు మాట్లాడుతూ..విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు అని దేశాభివృద్ధిలో విద్య ముఖ్య పాత్ర పోషిస్తుంది అని విద్యార్థులు అన్ని అవకాశాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు. కార్యక్రమంలో స్వయంకృషి ఫౌండేషన్ కొట్టే సతీష్ మాట్లాడుతూ..విద్యార్థులకు ఉపయోగపడే విధంగా 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్న సమయంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇస్తున్నామని, వాటిని సరిగా వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయటంలో కృషిచేసిన స్వయంకృషి ఫౌండర్ కొట్టే సతీష్ మరియు వారి బృందాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అడగగానే సహకారం అందివ్వటానికి ముందుకు వచ్చిన గద్దె సమ్మిరెడ్డికి స్వయంకృషి సభ్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మాన చేయటం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామస్తులు గుడిపాటి రమేష్ రెడ్డి , కామిడి వెంకట్ రెడ్డి, కామిడి శ్రీను , అనంతుల శ్రీను , మిర్యాల శ్రీను , దావా రాజిరెడ్డి , కాల్వ పెల్లి బుచ్చయ్య , దోమ భాస్కర్ , గద్దె దేవేందర్ , పాఠశాల స్టాఫ్ , స్వయంకృషి సభ్యులు సుమన్ , అఖిల్ ,సాయి ,రవి మరియు వేణు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్,నవంబర్22,ప్రభాతవార్త: జిల్లాలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాలను డిసెంబర్ 10లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మదుసూదన్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ నుండి మరుగుదొడ్ల నిర్వహణలో ఉన్న ఉత్తమ టాయిలెట్స్ ను గుర్తించి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రామ స్థాయిలో ఉత్తమ శానిటేషన్ వర్కర్లను గుర్తించి సన్మానించి నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి అనుమతి పత్రాలు అందజేశారు. ఈ మేరకు మరుగుదొడ్ల నిర్వహణ పరిశుభ్రతపై ప్రత్యేక గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఏవో విజయనిర్మల, డిఆర్‌డివో, శ్రావణ్, రవికుమార్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## ప్రజాపాలన కళాయాత్ర

మరిపెడ,నవంబర్22,ప్రభాతవార్త:




తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలపై కళాబృందంచే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మరిపెడకు చేరుకున్న కళాబృందం మండలంలోని గుండెపుడి, బుర్హాన్‌పురం, తానంచర్ల గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారునీ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి బండ వెంకన్న, కళాకారులు వెంకన్న, రాజమౌళి, అనిల్, శ్రీనివాస్, అశ్విని, కవిత, సింధుజ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అంకితభావంతో విదులు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మరిపెడ,నవంబర్22,ప్రభాతవార్త:



అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మారంతండా, పురుషోత్తమాయగూడెం, అబ్బాయిపాలెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం, మోడల్ స్కూల్, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్‌లో జరుగుతున్న ఇంటింటి సర్వే రికార్డుల డాటా ఎంట్రీ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల గణనలో స్వీకరించిన వివరాలు నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాకు ఇంటి నమోదుకు లాగిన్ ఇవ్వడం జరిగిందని డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతగా నమోదు చేయాలన్నారు. గడువులోపు సర్వేను పూర్తిచేయాలని ఇన్యుమనేటర్లకు దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, మరిపెడ తహాశీల్దారు డి.సైదులు, ఎంపిడివో పరిమి, విజయ, వ్యవసాయ అధికారి వీరాసింగ్, ఎపిఎం రాములు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్22,ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్‌లు కోరారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని పెరుమాళ్ల జగన్నాధం భవన్‌లో ఆకుల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఈ నెల 26న తలపెట్టిన నిరసనలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్పోరేట్ శక్తులే ప్రయోజనం పొందుతున్నాయని కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మిక, రైతుల, శ్రామికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మెట రాజమౌళి, నాగన్న, వీరన్న, మల్లయ్య, స్నేహబిందు, సంపూర్ణ, జయరాజు, వెంకన్న, మల్లేశం, శ్రీను, ఉప్పలయ్య, సుధాకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**-బయ్యారం ఎస్సై తిరుపతి**

బయ్యారం,నవంబర్22,ప్రభాతవార్త:



సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బయ్యారం ఎస్సై తిరుపతి అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పోలీస్ యూనిఫాంతో వీడియోకాల్స్ చేస్తే స్పందించొద్దని, విచారణ పేరుతో బెదిరిస్తే ఆందోళన చెందవద్దన్నారు. మీ పేరుతో కోరియర్ వచ్చిందని అందులో డ్రగ్స్ ఉన్నాయంటే నమ్మొద్దని, కంగారుపడి వ్యక్తిగత సమాచారం ఇవ్వొద్దన్నారు. అధికారులెప్పుడూ ఫోన్‌లో ఇంట్రాగేషన్ చేయరని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నిర్ణిత గడువులోపు నమోదు పక్రీయ పటిష్టంగా పూర్తి చేయాలి

గార్ల, నవంబర్22 ప్రభాతవార్త:



తగిన జాగ్రత్తలు పాటించి నిర్ణిత గడువులోపు సమాజిక సర్వే వివరాల నమోదు పక్రీయ పటిష్టంగా పూర్తి చేయాలని జడ్పి సిఈఓ నర్మదా సంబందిత అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించిన సర్వే సమాచారం నమోదు పక్రీయను డిపిఓ హరిప్రసాద్‌తో కలిసి పరిశీలించి సంబందిత అధికారులు, కంప్యూటర్ ఆపరెటర్లకు తగు సలహా, సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సామాజిక సర్వే వాటికి సంబందిత సమాచార వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తు జాగ్రత్తలు వహించి తప్పులు కాకుండా నమోదు చేయాలన్నారు. నమోదు పక్రీయ సక్రమంగా పట్టిష్టంగా నిర్వహించేందుకు అధికారులు ఆపరేటర్లకు సహకరించాలని, అదేవిధంగా నిర్ణిత గడువులోగా నమోదు పక్రీయ పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని సిఈఓ సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మంగమ్మ, పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత

గార్ల, నవంబర్22 ప్రభాతవార్త:



మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో ఇటివల గుండెపోటుతో మరణించిన యువకుడు నాగేల్లి మోహన్‌రావు కుటుంబానికి డివైఎఫ్ఐ, రెడ్‌స్టార్ యూత్ ఆద్వర్యంలో ఆర్ధిక సహాయం అందించారు. డివైఎఫ్ఐ, రెడ్‌స్టార్ యూత్ సభ్యులు శుక్రవారం గ్రామంలోని మృతుడి కుటుంబాన్ని సందర్శించారు. ఈసందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించి ఎల్లప్పుడు అండగా నిలుస్తామని, అధైర్యపడోద్దని ధైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వంగూరి కొండయ్య, రెడ్‌స్టార్ యూత్ స్టీరింగ్ కమిటి సభ్యులు మందుల వెంకటరమణ, వంగూరి శ్రీనివాస్, గ్రామపెద్దలు వంగూరి వీరభద్రం, తదితరులున్నారు.

## 50కేజిల బియ్యం వితరణ

మరిపెడ,నవంబర్22,ప్రభాతవార్త:



మరిపెడ పట్టణంలోని సీతారాంపురం కాలనీలో 3వ వార్డుకు చెందిన సోమారపు సామ్రాజ్యం ఇటీవల మృతిచెందగా సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు సహాయకర్ధంగా 50కేజిల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాజుద్దిన్, నాయకులు అఫ్జల్, రంగయ్య, రవి, లింగయ్య, రవి, మల్సూర్, శ్రీను, గోరే, సర్వర్, అప్సర్, ముత్తయ్య, వెంకటేష్, ప్రమోద్, పరుశురాములు, యాకుబ్‌పాషా, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## విత్తన శుద్దితో తెగుళ్లను నివారించుకోవచ్చు

గార్ల, నవంబర్22 ప్రభాతవార్త:



దమ్మునారు మడిలో కార్బండిజమ్ ఒకకేజి విత్తనాలకు ఒకగ్రాము కలిపి విత్తన శుద్ది చేసుకోవాలని తద్వారా తెగుళ్లనునివారించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని యాసంగి వరినారు మడులను విస్థరణ అధికారులతో కలిసి సందర్శించి నారుమడులను పరిశీలించి రైతులకు పలు సూచనలు, హాలను చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు చలిప్రభావంతో నారుఎదగగక పోవడం, ఆకులు పసుపు రంగులోకి మారి మొక్కలు చనిపోతాయని, అందుకు సాయంత్రం వేళలో నారుమడిలో నీరుతీసివేయాలని, పగటిపూట వెచ్చటినీరు పెడుతు ఉండాలన్నారు. సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురుబద్దలు అమర్చి వాటిమీద సన్నటి ప్లాస్టిక్ పట్టాలతో నారుమడి మీద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలని సూచించారు. జింకులోపంతో ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయని, అందుకు జింకుసల్ఫేట్ 2గ్రా. లీటరు నీటికి కలిపి పిచకారి చేయాలన్నారు. కెఎన్ఎం1638, కెఎన్ఎం118, ఇర్ఎన్ఆర్15048, ఎంటియు1010 విత్తనాలు యాసంగికి అనువైన వరిరకాలని దుకాణాలలో అందుబాటులో ఉన్నాయని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ కిరణ్, రైతులు, తదితరులున్నారు.

# బిఆర్ఎస్ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు : మాజీ జడ్పిటీసీ

## తెలంగాణను బిహార్,అస్సాంలా మార్చలని బిఆర్ఎస్ కుట్రలు

నెల్లికుదురు,నవంబర్ 22, ప్రభాతవార్త



తెలంగాణ ప్రజలు చీదరించుకుని బిఆర్ఎస్ పార్టీని ఓడించినా.. అధికారం కోసం బిఆర్ఎస్ పార్టీ పాలకపార్టీ కాంగ్రేస్‌పై చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని,తెలంగాణను బిహార్,అస్సాంలా మార్చలని బిఆర్ఎస్ కుట్రలు పన్నుతున్నారని మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కాంగ్రేస్ పార్టీ నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ....ఇటీవల మహాబూబ్‌నగర్ జిల్లా లగచర్లలో ప్రభుత్వం భూ సేకరణ జరిపేందుకు వచ్చిన కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులపై ముందస్తు ప్రణాళికతో సురేష్ అనే వ్యక్తిని ప్రేరెపించి నాడు బిహార్‌లో కలెక్టర్‌ను హతమార్చిన విధంగానే తెలంగాణలో లగచర్లతో దాడులు,హాత్యలకు ప్రేరెపించి కాంగ్రేస్ ప్రభుత్వాన్ని బదునాం చేయాలని కుట్రలు పన్నిన బిఆర్ఎస్ ఏ మొఖం పెట్టుకుని మహాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 25న చేయబోతున్న ధర్నా చేయబోతుందని,ఈ ధర్నాను ఖండిస్తున్నామన్నారు. మీ ప్రభుత్వంలో కట్టిన కలెక్టరేట్ భవనాలు,మెడికల్ కాలేజీ భవనాలు గిరిజనులవి కావా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంచాల వెంకటేశ్వర్లు,వెన్నం మోహాన్‌రెడ్డి, బిక్షం,ఆకుల నాగయ్య,ఆకుల కొంరెల్లీ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నఖిలీ విత్తనాలను విక్రయిస్తే చట్టరీత్య చర్యలు

నర్సింహులపేట,నవంబర్ 22, ప్రభాతవార్త



జైశ్రీరామ్ గొల్డు విత్తనాల పరిశోధనలో నిఖిలీ విత్తనాలైతే విత్తన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని వ్యవసాయశాఖ మరిపెడ ఏడిఏ విజయచందర్ హెచ్చరించారు.శుక్రవారం మండలంలోని పలుగ్రామాల్లో జైశ్రీరామ్ గొల్డుతో నష్టపోయిన రైతుల పంటపోలాలను మల్యాల కృషివిజ్ఞాన కేంధ్రం వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ విజయ కుమార్,మిర్యాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

నెల్లికుదురు,నవంబర్ 22, ప్రభాతవార్త



కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేఖ వీరన్న పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...26న జిల్లా కేంద్రంలో స్దానిక వ్యవసాయ మార్కెట్ నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు బారి ర్యాలీగా జరుగుతున్న మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆలకుంట్ల సాయిలు,జిల్లా రైతు సంఘం నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్,రేసనపల్లి నవీన్,చిర్ర సత్యనారాయణ,బిక్షపతి,ఇరుగు అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## వేతన చెల్లింపులో అడ్డంకులను తొలగించాలి

నర్సింహులపేట,నవంబర్ 22, ప్రభాతవార్త



నూతన ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించడంలో ప్రాన్ కేటాయింపులు అలస్యం కాకుండా అడ్డంకులు తొలగించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మరిపెడ ఎమ్టిఓకు వినతిపత్రం అందచేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు వేణుగోపాల్,మండల ప్రధాన కార్యదర్శి యనమల శ్రీనివాసన,దంతాలపల్లి ప్రధాన కార్యదర్శి చింతల సురేష్,రామయ్య,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## జీవనజ్యోతి భీమా చెక్కు అందజేత

చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



బాధిత కుటుంబానికి అధికారులు భీమా చెక్కును అందించారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామానికి చెందిన పసునూరి మరెమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ మేరకు చెన్నారావుపేట ఎస్‌బిఐ బ్యాంకులో రూపాయలు 436తో చేయించుకున్న భీమా మంజూరు అయింది.దీంతో మృతురాలి భర్త బాబుకు బ్యాంకు మేనేజర్ మోహన్ దాస్ శుక్రవారం భీమా చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కట్టస్వామి, సిఎఫ్ఎల్ కన్వీనర్ శ్రీకాంత్,నరేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లో ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్త పడాలి

దుగ్గొండి, నవంబర్ 22, ప్రభాతవార్త



విద్యుత్ సబ్ స్టేషన్లో ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్త పడాలని సీఎండీ వరుణ్ రెడ్డి అన్నారు.మండలంలోని తొగర్రాయి, దుగ్గొండి విద్యుత్ సబ్ స్టేషన్లను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా అందేవిధంగా చేస్తామన్నారు.ఈ విద్యుత్‌లైన్లను అప్‌డేట్ చేయాలన్నారు.ఓవర్‌లోడ్,ట్రాన్స్ ఫార్మర్లను గుర్తించాలన్నారు.రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా సిబ్బంది చూసుకోవాలన్నారు. మల్లంపల్లి గ్రామంలో ప్లాట్ ఇండికేటర్ పరికరం అమర్చడం జరిగిందన్నారు.ఈ పరికరంతో ఎక్కడైనా అంతరాయం కలిగి వెంటనే తెలుస్తుందన్నారు.ఈ పరికరంతో నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా అందేవిధంగా చేస్తుందన్నారు.రైతులకు విద్యుత్ సప్లైలో అంతరాయం కలుగకుండా చూసుకోవాలన్నారు.ఈ ఇండికేటర్ పరికరం అమర్చడం వలన సమయం శ్రమ ఆదా అవుతుందన్నారు.సిబ్బంది విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలన్నారు.రైతులకు విద్యుత్‌పై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఈలు అశోక్, కృష్ణ, సీఈ ప్రాజెక్ట్ అధికారి రాజు చౌహన్, జీఎంఐటి శ్రీనివాస్, ఎస్ఈ మధుసూదన్, డీఏ తిరుపతి, ఏఈలు రాంమూర్తి, ప్రత్యూష, లైన్ ఇన్‌స్పెక్టర్ అజీం పాషా, అసిస్టెంట్ లైన్‌మెన్ రాజా, అజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దొంతి అవియుక్త్ రెడ్డికి స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



దొంతి అవియుక్త్ రెడ్డికి ఎయిర్పోర్టులో యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు.ప్రియతమ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి ఉన్నత చదువుల నిమిత్తం అమెరికా వెళ్లి తిరిగి శుక్రవారం స్వదేశానికి విచ్చేస్తున్న సందర్భంగా వారికి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టులో ప్రముఖ వ్యాపారవేత్త నవీన్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, రుద్రగూడెం మాజీ ఉప సర్పంచ్ బైకని శివకోటి, యూత్ కాంగ్రెస్ నాయకులు కదురు కార్తీక్ స్వాగతం పలికారు.

## ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలి

ఇనుగుర్తి,నవంబర్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాపారావు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో గ్రామ కార్యదర్శి ఆవుల వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారొఖో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గత ప్రభుత్వం ఆయాంలో కేవలం తహాశీల్దార్ భవనాన్ని మాత్రమే ఏర్పాటు చేసి,మిగితా కార్యాలయాలు ఏర్పాటు చేయకుండా విస్మరించారని,దీనితో మండల ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని,ప్రజాప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వమైన వెంటనే మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఏర్పాటు చేసి,ప్రజలకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు నర్సయ్య, జలందర్, ఎల్లయ్య,సిఐటియు మండల కార్యదర్శి జయరాజు,సిపిఎం గ్రామశాఖ సభ్యులు సంజీవరెడ్డి, సత్యం, నర్సయ్య ,చెన్నయ్య, ఉప్పలయ్య, సాయిలు, ఎ ఉప్పలయ్య, యాకమ్మ,అమీర్,రాజు,సోమయ్య,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు

ఇనుగుర్తి,నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని చిన్నముప్పారం బిఆర్ఎస్ యూత్ నాయకులు కట్ల అనీలన కుమారుడు శ్రీహన్ష పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం నిర్వహించుకోగా,బిఆర్ఎస్ నాయకులు చిన్నారిని అశీర్వధించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దర్శనం బిక్షపతి,మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్,పిఏ రాయిలి గంగాధర్,గ్రామపార్టీ అధ్యక్షులు నామాల మహేష్,సురేందర్,ఇసంపెల్లి సాయికుమార్,వీరన్న,సుధాకర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మికుల కు జీవన బృతి 12000 ఇవ్వాలి

*కొత్తగూడ నవంబర్ 22 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది వ్యవసాయ కూలీల 12 వేల జీవనభృతి ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్నఅన్నారు. శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమాదేవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ కార్మికులను గుర్తించి వారికి సంవత్సరానికి రూ.12,000 జీవనభృతి ఇస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు.. తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ డిమాండ్ కోసం దశల వారి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం పూర్తిగా యాంత్రికరణ జరిగి కూలీలకు పని దొరకటం లేదని ఉపాధి కోసం పట్టణాలకు వలసపోతూ మానసిక ఆవేదనను సంఘర్షణలు ఎదుర్కొంటున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో వాగ్దానం చేసినట్టుగా వ్యవసాయ కార్మికులకు 12,000 జీవన మృతిని వెంటనే అమలు చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతారం చేస్తామని ఆయన



హెచ్చరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు డిసెంబర్ 2న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి గొంది సమ్మయ్య, మండల నాయకులు కంగాల పాపయ్య,ముద్దరబోయిన కొమ్మాలు, ఐత శ్రీ రాములు,గట్టి సారయ్య, వెంకన్న సారయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడా గంగారం మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి చెకుముకికి వివేకవర్ధిని విద్యార్థులు

*కేసముద్రం, నవంబర్ 22, ప్రభాతవార్త*

జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టుకు కేసముద్రంకు చెందిన శ్రీవివేకవర్ధిని పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. మండలస్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులే అత్యధిక మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం



చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు ఎండి హఫీజ్, కె సుభాస్ పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం ఢీకొని గొర్రెలు మృతి

*గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త*

ద్విచక్రవాహనం ఎదురుగా వస్తున్న గొర్రెల మందపైకి దూసుకుపోగా ఐదు గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని నాయకపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన వ్యక్తి తన ద్విచక్రవాహనంపై శుక్రవారం రాత్రి తమ గ్రామానికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలోని నాయకపల్లి శివారు బతుకమ్మఘాట్ వద్ద ఎదురుగా వస్తున్న గొర్రెల మందపైకి ద్విచక్రవాహనం దూసుకెళ్లింది. కాగా ఈ సంఘటనలో నాయకపల్లి గ్రామానికి చెందిన చిన్నబీరయ్య మందలోని



ఐదు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా మరికొన్ని గొర్రెలు గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు.

# క్షతగాత్రులకు మాజీ ఎంపిపి పరామర్శ

*గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం పరామర్శించారు. గూడూరుకు చెందిన పానుగంటి రామకృష్ణ, వేముల సంపత్, బొలాగాని శ్రీధర్‌లు ఇటీవల జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డారు. కాగా శుక్రవారం మాజీ ఎంపిపి రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు వారి వారి గృహాలకు వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎండి యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, పెసరి శివ, మల్లేష్, శివకృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కోతుల బెడద

*నడికూడ,ప్రభాతవార్త:*



గ్రామాల్లో కోతుల బెడద విపరీతంగా పెరిగింది.ఎవరూ పట్టించుకునే వారు లేరని ప్రజలు వాపోతున్నారు.కోతుల బెడద విపరీతంగా ఉందంటూ అధికారులకు ప్రజలు విన్నవించుకున్నప్పటికీ గ్రామాల్లో ఎలాంటి చర్యలు లేవంటూ ఆవేదన చెందుతున్నారు.గ్రామాల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి.ఇళ్లు,దుకాణాల్లో తినుబండారాలు వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి.ఇంటి తలుపులు తీస్తే చాలు ఇంట్లో చొరబడి వస్తువులను చిందరవందన చేస్తున్నాయి.ఆరుబయట ఎండబెట్టిన వాటిని,గ్రామాల్లో రోడ్లపై ఆరబోసిన దాన్యం కూడా వదలడం లేదు.కోతుల గుంపు దర్జాగా తిరుగుతుండడంతో జనాలు బయటకు రావాలంటేనే జంకే పరిస్థితి ఉంది.రోడ్డుపై వెళ్లే జనాలపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయంటూ ఆందోళన చెందుతున్నారు.అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరినప్పటికీ పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.అధికారులు,నాయకులు దీనిని ప్రధాన సమస్యగా తీసుకొని కోతుల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# యాంటీ బయోటిక్స్ అతిగా వాడొద్దు

## హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

యాంటీ బయోటిక్స్ అతిగా వాడొద్దని హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ప్రజలకు సూచించారు. జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాపక్కపల్లి గ్రామంలో డాక్టర్ రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో యాంటీ మైక్రో బయల్ రెసిస్టెన్స్ (ఎయంఆర్) వీక్ క్యాంపెయిన్ పై 5వ రోజులో భాగంగా గ్రామస్థులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి, అంగన్‌వాడీ టీచర్ లకి, పాఠశాల ఉపాధ్యాయులకి, ఆరోగ్యమహిళా కార్యకర్తలకి, ఆశ కార్యకర్తలకి, గ్రామంలోని యువజనులకి, ఉపాధీ హామీ సిబ్బందికి హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అవగాహన కల్పించారు




# జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

*కేసముద్రం, నవంబర్ 22, ప్రభాతవార్త*




టిఎస్‌యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ కోరారు. కేసము ద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆ సంఘ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 1న కురవి మండల కేంద్రంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో ఈ మహాసభలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిస్థితులు, విద్యారంగ బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణ గురించి, ఉపాధ్యాయుల సమస్యల గురించి ఈ మహాసభల్లో చరి ్చంచనున్నట్లు తెలిపారు. అనేక డిమాండ్లను ప్రభుత్వ ధృష్టికి తెస్తూ తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా, మండల ప్రతినిధులు డి హుసేన్, బి భద్రు, ఎం వెంకట్, ఎస్‌కె జానిమియా, భద్రాసింగ్, కళ్యాణ్, మధు, నాగరాజు, వీరస్వామి పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ వల్ల కలిగే లాభ, నష్టాలను వివరించిన మల్లారెడ్డి యూనివర్సిటి విద్యార్థులు



*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మల్లారెడ్డి యూనివర్సిటి విద్యార్థులు సెల్‌ఫోన్ వాడడం వల్ల కలిగే లాభాలు, నష్టాల గురించి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వివరంగా చెప్పారు. పిల్లలు ఎక్కువగా ఫోన్ కి బానిస కావడం వల్ల అనేక రోగాల బారిన పడుతున్నారని, బయట ప్రపంచంతో సంబంధం లేకుండా ఉన్నారని తెలిపారు. సెల్‌ఫోన్ వాడడం వల్ల ముఖ్యంగా కంటి జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటి విద్యార్థినీలు ప్రతిభ, జ్యోష్ణవి, కీర్తి, కీర్తన, ఎస్. కీర్తి, రక్షిత, షీబాతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ లో విద్యా విషయక పరిశీలన

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం విద్యా విషయక పరిశీలన చేశారు. సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరీంనగర్ విభాగ్ అకాడమిక్ ఇంచార్జీ కాటమ రవీందర్, విభాగ్ కార్యదర్శి దేవేందర్ విద్యా విషయక పరిశీలన చేశారు. అనంతరం ఆచార్యులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనం పథకం పకడ్బందీగా అమలుచేయాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మధ్యాహ్న భోజన పథకంపై తీసుకోవాల్సిన చర్యలను జిల్లాలోని అన్ని మండలాల ఎంఈవోలకు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, వెల్ఫేర్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లకు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో శుక్రవారం గుగూల్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వంట పాత్రలను పరిశుభ్రం చేయడం, కూరగాయల శుభ్రత తప్పనిసరిగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తాజా కూరగాయలనే వాడాలని వంట వండే ప్రదేశం అలాగే విద్యార్థులకు వడ్డించేటువంటి ప్రదేశం కూడా



శుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని స్కూల్లో పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎంఈఓలు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, మధ్యాహ్న భోజన పర్యవేక్షణకు కమిటీలను రూపొందించుకొని వెంటనే అమలు పరచాలన్నారు. ప్రతీ పాఠశాలను పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే రెసిడెన్షియల్ పద్ధతిలో నడుస్తున్న పాఠశాలలన్నీ కూడా అన్ని పూటలా విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి శుభ్రత పాటించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. బియ్యం, పప్పుదినుసులు, కూరగాయల నిల్వ ఉంచే విధంగా తెలియచేయాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ నర్మెట మండలకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల మోడల్ హైస్కూల్‌ను సందర్శించి భోజన పథకాన్ని పరిశీలించారు. ఆహార పరిశుభ్రతలో ఉన్నతాధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ ఎంపీడీవో, ఎంఈవో, ప్రిన్సిపాల్ తదితరుల పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**-జిల్లా కలెక్టర్**

**అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,నవంబర్22,(ప్రభాతవార్త):*

ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చూడాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు వారికి కేటాయించిన మండలాలను సందర్శిస్తూ జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు



ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 126సంక్షేమ గృహాల్లో క్రమం తప్పకుండా జరిగే తనిఖీలు నిర్వహించాలన్నారు. చలికాలం దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్య, వైద్యం, శానిటేషన్, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలని సూచించారు. హాస్టళ్లలో రాత్రి వేళల్లో విద్యుత్ నిరంతరంగా ఉండే విధంగా చూడాలని, విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. వంటశాలలో సిబ్బంది శుభ్రంగా ఉండాలని, విద్యార్థులు పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మండలాల ప్రత్యేక అధికారులు వసతి గృహాల తనిఖీ, ఇతర అభివృద్ధి పనుల పురుగతిపై నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారి, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డీఆర్‌డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్‌రాజు, జెడ్పీసీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ నర్సింహస్వామి, డిడి సురేష్, డిహెచ్ఓ మరియన్న, డిఏఓ విజయనిర్మల, డిడబ్ల్యూఓ సైదా తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ భర్తీలో అవతకవలు

**- జాతీయ ఎస్టీ కమిషన్‌కు**

**- వైద్యవిధాన పరిషత్‌కు ఫిర్యాదు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా ప్రభుత్వ వైద్యకశాలలో నిర్వహించిన ఔట్ సోర్సింగ్ డ్రైవర్ నియామకాలపై మెరిట్‌ప్రకారం కాకుండా తక్కువ ఉన్నవారికి ఉద్యోగం కేటాయించడంపట్ల బాధితులు శుక్రవారం జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా బాధితులు జనగామ జిల్లా అడవికేశ్వాపూర్ గ్రామానికి చెందిన బానోతు రాంకోటి తెలిపిన వివరాల ప్రకారం... జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ వైద్యకశాలలో ఔట్‌సోర్సింగ్‌లో డ్రైవర్ ఉద్యోగంకోసం దరఖాస్తు చేసుకున్న తరువాత ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్‌లో వరుస క్రమంలో ఇవ్వకుండా అర్హత ఉన్న నిరుద్యోగులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ప్రతీసారి నోటిఫికేషన్ విడుదల చేసినప్పటి నుంచి మొదటి ప్రొవిజినల్ జాబితా ఇచ్చిన వరకు ప్రతీదీ పబ్లిక్ డిమాండ్‌లో పెట్టి పత్రిక ప్రమరణార్థం ఇచ్చేవారని, కానీ ఎంపిక జాబితా విడుదల పత్రిక ప్రకటన ఇవ్వకపోవడంతో ఇందులో ఆవు కథలకు దారితీస్తుందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు. ఎంపిక చేసిన జాబితాలో ఫైనల్ జాబితాలో అధికారుల సంతకాలు లేకపోవడం, ఉదాహరణకు ప్రొవిజినల్ మెరిట్ జాబితా ఇచ్చినప్పుడు దాదాపు ఎనిమిదిమంది అధికారుల సంతకాలతో జాబితా విడుదల చేశారని, చివరి జాబితా వచ్చేసరికి ఎవరి సంతకాలు లేకుండా



కళాశాల వెబ్‌సైట్‌లో పెట్టడం ఈ పరిణామాలన్నీ చూస్తుంటే భారీ తరహా కుంభ కోణం జరిగిందనిపిస్తుందని ఆరోపిస్తూ నిరుద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈసంఘటనపట్ల తెలంగాణ వైద్యవిధాన పరిషత్‌కు, జాతీయ ఎస్టీ కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, అలాగే హైకోర్టులో కూడా ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. అర్హత ఉన్న నిరుద్యోగులకు అన్యాయం చేయవద్దని ఈసందర్భంగా కోరారు. ప్రొవిజినల్ మెరిట్ తక్కువ ఉన్న వారిని ఎంపికచేయడంపట్ల తమకు అన్యాయం జరుగుతుందని, మెరిట్ ప్రకారం ప్రొవిజనల్ మెరిట్ జాబితాలో ముందున్నవారికి ఉద్యోగాలు భర్తీచేసి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ద్వారా తెలియచేసినట్లు తెలిపారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన డాక్టర్ హరి రమాదేవి దంపతులు

*ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను హైదరాబాదులోని వారి నివాసంలో వరంగల్ జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ హరి రమాదేవి, హరి రమేష్ బాబు దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.



# లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

**-సీనియర్ సివిల్ జడ్జి సురేష్**

*మహబూబాబాద్ టౌన్,నవంబర్22,(ప్రభాతవార్త):*



జాతీయ లోక్ అదాలత్‌ను డిసెంబర్ 14న నిర్వహించనున్నందున దానిని విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ కోరారు. శుక్రవారం మహబూబాబాద్ కోర్టు ఆవరణలో సబ్‌డివిజన్ పోలీస్ ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా కోర్టులో వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అన్ని కేసులను ఏకకాలంలో పరిష్కరించడం సాధ్యం కాదని అందుచేత మన చేతిలో ఉన్న అత్యున్నతమైనటువంటి ఆయుధమైన లోక్ అదాలత్‌ను వినియోగించుకొని రాజీపడదగిన క్రిమినల్, సివిల్ భూతగాదా, మోటారు వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదాకేసులు, బ్యాంకు చెక్‌బౌన్స్, ఎలక్ట్రిసిటి, చిట్‌ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ, ట్రాఫిక్, ఈచలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులో తెలియజేసి రాజీకుదుర్చుకొని కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన వాతావరణాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, డిఎస్పి తిరుపతిరావు, పిపి వెంకటేశ్వర్లు, రూరల్ సిఐ సర్వయ్య, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, కోర్టు కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొన్నారు.

# విడుదలైన ఖైదీలు సత్ప్రవర్తనతో ఉండాలి

**-సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్**

*జనగామ టౌన్, నవంబరు 22 (ప్రభాతవార్త :*

విడుదలైన తరువాత ఖైదీలు సత్ప్రవర్తనతో ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ జనగామ జిల్లా సబ్‌జైలును సందర్శించారు. ఈసందర్భంగా జడ్జి ఖైదీలతో మాట్లాడుతూ భోజన వసతులు, వైద్యసౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు వస్తున్నారా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారా అని వారిని ప్రశ్నించారు. అలాగే ఖైదీల అందరికి న్యాయవాదులు ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఖైదీల కేసు స్టేటస్, బెయిల్ షూరిటీ పెట్టుకోలేని వారిని పెట్టుకోలేక పోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి ఆర్థిక స్థోమత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. సబ్‌జైలు సూపరింటెండెంట్ కృష్ణకాంతి నుంచి ఖైదీల జాబితా తెప్పించుకుని అందులో బెయిల్ తీసుకొని షూరిటీ పెట్టుకోలేని పేదవారు ఎంతమంది ఉన్నారు అని తెలుసుకొని వారికి విడుదల కావడానికి తగు ఏర్పాట్లు చేస్తానని అన్నారు. ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. విడుదల అయిన తరువాత ఖైదీలు సత్ప్రవర్తనతో ఉండాలని హితబోధ చేశారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కృష్ణకాంతి, జైలు సిబ్బంది, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే డాటాఎంట్రీని పరిశీలించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా రఘునాథపల్లిలోని సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్‌లో సమగ్ర ఇంటింటి సర్వే డాటా అప్‌లోడ్ కొరకు ఏర్పాటుచేసిన కంప్యూటర్ కేంద్రాన్ని కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి సర్వే ఆన్‌లైన్ డాటాను ఎటువంటి పొరపాటు లేకుండా అవగాహనతో చేపట్టాలన్నారు. అధికారులు కేంద్రాన్ని నిరంతరం సందర్శించి ఆన్‌లైన్ డేటా త్వరితగతిన పూర్తి చేసేలా పర్యవేక్షించాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్ ఇతర అధికారులు, సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు. అలాగే జనగామ క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో, చిల్పూరులోని విద్య వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమగ్ర ఇంటింటి సర్వే ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. డాటా ఎంట్రీ అవగాహనతో చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.